18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 26 అక్టోబర్ 2024 | పేజీలు 13

తుపాకుల కాల్పుల ఘటనలో

# 10మంది అరెస్టు..

- పరారిలో ఇద్దరు
- నకిలి బంగారం అమ్మకాల్లో విబేదాలే ఘర్షణకు కారణం
- విలేఖరుల సమావేశంలో ఎస్పీ వి.రత్న



ధర్మవరం, మేజర్ న్యూస్: బత్తలపల్లి మండలం రామాపురం వద్ద నకిలి బంగారం విషయంలో రెండు ముఠాల మధ్య జరిగిన నకిలి తుపాకులతో కాల్పులఘటనకు సంబంధించి 10 మందిని అరెస్టుచేసినట్టు సత్యసాయిజిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. సంఘటన జరిగిన వెంటనే ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యం లోనాలుగు పోలీసు బృందాలను ఏర్పాటుచేసి తక్కువ సమయంలోనే నింధితులను అరెస్టు చేయడం అబినందనీయ మన్నారు. శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో అరెస్టు వివరాలను వెల్లడించారు. అన్నమయ్య జిల్లా షికారిపాలెం గ్రామానికి చెందిన పొమారి బంగారి, రాణా హరీశ్, రాణా నూర్ అలియాస్ రాణా బాబురాజా, పోమరి విలాస్ అలియాస్ ఇలాచి కలిసి అసలు బంగారం ముసుగులో నకిలి బంగారాన్ని విక్రయిం చడం ద్వారా ప్రజలను నిత్యం మోసం

మిగతా 03

# యువత ట్రాన్స్‌పోర్ట్ రంగంలో రాణించాలి

## తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి



టాక్స్‌లలో మినహాయింపు ఇవ్వాలి

యువతలో అలసత్వం పెరిగిపోయింది

వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాణించాలి..

అన్ని వసతులున్నా ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పూర్తిగా వెనుకపడ్డారు

"యువత ట్రాన్స్ పోర్ట్ రంగంలో రాణించాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత ఆయా విభాగాలలో రాణించాలని కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలనే తపన పూర్తిగా తగ్గిపోయిందన్నారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే మార్గాలను ఎంచుకుంటున్నారని, దీనివల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

అనంతపురం మేజర్ న్యూస్

యంగ్ అండ్ ఎనర్జిటిక్ అని చెబుతున్నారే తప్ప ఎనర్జీ లేదని తీవ్రంగా మండిపడ్డారు. ట్రాన్స్‌పోర్ట్ రంగం అత్యంత ప్రధానమైనదని ఈ రంగంలో రాణించేందుకు సత్తా ఉన్న యువత ఉన్నప్పటికీ ముందుకు రావడం లేదని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తర భారత దేశానికి చెందిన యజమానులు దక్షిణ భారత దేశంలో వివిధ రాష్ట్రాలకు తమ బస్సులను నడుపుతున్నారని తెలిపారు. మనవాళ్లు ఎందుకు వెళ్లడం లేదంటూ ప్రశ్నించారు. టాక్స్‌లలో మినహాయింపు అందించడం ద్వారా నేటి యువత రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

04






రోడ్డు ప్రమాదాల

# నివారణ చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం మేజర్ న్యూస్ :

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలు చేపట్టాలని.. జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ, రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, లైటింగ్, బోర్డ్, సిగ్నల్ లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకాఎక్కడైనా చేయవలసిన అవసరముంటే ఇందుకోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. మోటార్ సైకిళ్లను నడిపేవారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,

మిగతా 2లో



బీమా విధానంపై

# అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

రబీ సీజన్‌లో వరి, వేరుశెనగ, టొమాటో పంటలకు సంబంధించి రబీ 2024 -25 సంవత్సరానికి రైతులే పంట బీమా చేయించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు.

08




"నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శుక్రవారం మధ్యాహ్నం గందరగోళంతో రోగులు వారి సహాయకులు తీవ్ర అవస్థలు పడిన వైనం చోటుచేసుకుంది. కనీస అవగాహన లేని వైద్య బృందం సృష్టించిన అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తీవ్ర గందరగోళంతో ఆందోళనకరమైన పరిస్థితి నెలకొంది."

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గందరగోళం

సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో తీవ్ర ఇబ్బందులు

కనీస అవగాహన లేని వైద్య బృందం

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారి

ముందస్తు సమావేశాలు నిర్వహించకుండా గందరగోళం సృష్టించిన వైనం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉన్నతాధికారి తీవ్ర నిర్లక్ష్యం, అలసత్వ ధోరణి నేపథ్యంలోనే ఇట్లాంటి దుర్భరమైన పరిస్థితి నెలకొందని తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీస అవగాహన కల్పించడం లో వైద్యాధికారి పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో దాని పర్యవ్యసనాన్ని సామాన్య రోగులు వారి సహాయకులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ముందస్తుగా సమావేశం నిర్వహించి సదరం క్యాంపులకు సంబంధించి వారికి పూర్తి అవగాహన కల్పించడంలో ఉన్నతాధికారి తీవ్ర నిర్లక్ష్యం చేయడంతో ఇలాంటి దుర్భరమైన పరిస్థితి నెలకొందని అక్కడి వైద్యులు వైద్య బృందం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

02

### ఎందుకీ గందరగోళం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ఉన్న వికలాంగులు లకు 15000 పెన్షన్ అందించేందుకు ప్రతి మంగళవారం, శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు వాటికి సంబంధించిన దరఖాస్తులలో వైద్యులు ఆమోదం తెలిపేందుకు అవకాశం కల్పించారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఆయా వికలత్వం సర్టిఫికెట్లు కలిగిన వారికి



## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఫ్యాన్సీ హెల్మెట్ ధరించిన వారిని గుర్తించి నగదు అవార్డును ప్రకటించడం ద్వారా వాటిని ప్రోత్సహించినట్టు అవుతుందన్నారు. జిల్లాలో 125 సీసీ కెమెరాలు 4 మెగా పిక్చర్స్ వర్కింగ్ లో ఉన్నాయని, దీనిని 8 మెగా పిక్చర్స్‌గా అప్డేట్ చేయాలని పోలీస్ శాఖ వారు కోరారని, దీనికి సంబంధించి ఏడు రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని అనంతపురం కార్పొరేషన్ అధికారులకు ఆదేశించారు. నగరంలో సాక్షి ఆఫీస్‌రూట్‌లో, శిల్పారామం, కళ్యాణదుర్గం రోడ్, తపోవనం, రోడ్‌లో లైటింగ్ ఏర్పాటు, తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని, దీని ద్వారా ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ (ఎమర్జెన్సీ ) నెంబర్ 1033 పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రహదా రులపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. బ్లాక్‌స్పాట్ నందు ఒక సంవత్సర కాలంలో 13 ప్రమాదాలు జరిగాయని, అందులో 15 మంది మరణించారని, మనం గుర్తించిన బ్లాక్ స్పాట్ నందు మరల ప్రమాదాలు జరుగుతున్నాయి అంటే వీటిపై ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగంలో వారు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జనవరి నుంచి అక్టోబర్ వరకు ఐదు ప్రమాదాలు జరిగాయని, మూడు ప్రమాదాలకు సంబంధించిన డ్రైవర్లను సస్పెండ్ చేసామని, ఇంకొక ప్రమాదంలో డ్రైవర్ మరణించడం జరిగిందని, మరొక ప్రమాదంలో డ్రైవర్ ప్రమేయం లేదని గుర్తించడం జరిగిందని దీనికి సంబంధించిన నివేదికలు అందజేయడం జరిగిందని ఆర్టీసీ ఆర్‌ఎం తెలిపారు. ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, ఏపీఎస్‌ఆర్టీసీ ఆర్‌ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్‌ఓ ఈబి దేవి, డిసిహెచ్‌ఎస్ పాల్ రవికుమార్, డీఎస్పీలు, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి,ఆర్‌అండ్‌బి, నేషనల్ హైవే అధికారులు, ట్రాఫిక్ సిఐ, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయల పాలకమండలి సభ్యులుగా అవకాశం కల్పించినందుకు హర్షం వ్యక్త పరుస్తున్న నాయి బ్రాహ్మణులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : దేవాలయాల పాలకమండలలో సభ్యులుగా అవకాశం కల్పించినందుకు నాయి బ్రాహ్మణులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని రాయలసీమ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం కన్వీనర్ ధనుంజయ తెలిపారు. అనంతరం కన్వీనర్ ధనంజయ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు అన్ని దేవాలయ పాలకమండలి సభ్యులకు అవకాశం కల్పించే విధంగా క్యాబినెట్ మీటింగ్ లో తీర్మానం చేయడం శుభపరిణామమం అన్నారు. దేవాలయ పాలక మండల సభ్యులుగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నియోజవర్గ ఎమ్మెల్యే ఆర్థిక మంత్రి కేశవ్‌కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్ కి మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఋషివర్మ, సభ్యులు రామాంజనేయులు, శివానంద, శంకర్, అశోక్, మధు, నాగరాజు, శీను తదితరులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యాన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఉద్యాన అధికారి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలం గంగవరం గ్రామం లో కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి ఎం కృష్ణ తేజ క్షేత్రస్థాయిలో శుక్రవారం పర్యటించారు. అలాగే ఉద్యాన శాఖ అమలు చేసే 2024-25 ఆర్థిక సంవత్సరం, ఎంఐడి హెచ్ - కొత్త పండ్లతోటల విస్తరణం కింద దానిమ్మ, అరటి, బొప్పాయి- విడిపూల సాగు హైబ్రిడ్ బంతిపూలు, హైబ్రిడ్ చామంతి, లిల్లీ, కనకాంబరం ఆర్‌కెవివైలో హైబ్రిడ్ వెజిటబుల్ సీడ్ కింద -ఉల్లి, బెండ, వంగ ఇతర హైబ్రిడ్ కూరగాయల సాగు చేసిన వాళ్ళు ఎవరైతే ఉంటారో వారికి 1హెక్టార్ కి 3000 రూపాయలు, ప్యాక్ హౌసు ఫారం పాండు, కమ్యూనిటీ ఫారం పాండ్లు 40 నుంచి 50% రాయితీ అందించడం జరుగుతుందనీ మరియు తైవాన్ స్ప్రేయర్లు అందిస్తున్నారని, ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ రైతులకు ప్రాధాన్యత ఉంటుందని కావాల్సిన రైతులు గ్రామస్థాయిలో ఉన్న ఆర్‌ఎస్కె సిబ్బందిని సంప్రదించవలసిందిగా ఉద్యాన అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గందరగోళం



▸▸ మొదటి పేజీ తరువాయి

85% పైబడిన సదరం సర్టిఫికెట్ కలిగిన వారికి మాత్రమే ఈ పెన్షన్కు అర్హులని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తాము అందించిన విధివిధానాలలో పొందుపరిచారు. అదే వధంగా వాటికి సంబంధించి వైద్యులు నిర్ధారణ చేసి ప్రత్యేకంగా అందించిన దరఖాస్తులో వారు తమ ఆమోదం తెలిపే విధంగా సంతకాలు చేయాల్సి ఉంది. దీంతో ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులు వందలు వేల సంఖ్యలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్నారు. కనీసం వాటిలో సదరం సర్టిఫికెట్ లేనివారికి కూడా సంబంధిత వైద్యులు ఎలాంటి పరిజ్ఞానం లేకుండా వారికి ఆమోదం తెలిపే విధంగా సంతకాలు చేసి తమ చేతులు దులుపుకున్నారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తీవ్రమైన గందరగోళ పరిస్థితి నెలకొంది. కనీస అవగాహన లేని విధంగా వ్యవహరించడంతో రోగులు వారి సహాయకులు తీవ్ర అవస్థలు పడ్డారు.

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇంతటి దుర్భరమైన పరిస్థితి ఉంటే రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న పరిస్థితికి సంబంధించి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల పట్ల కఠిన నిర్ణయంతో వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.**

### కనీస అవగాహన లేని వైద్య బృందం

జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వికలాంగులు సదరం సర్టిఫికెట్ కూడా లేకుండా వారు దరఖాస్తు చేసుకున్న అర్జీ తో వారు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చేరుకున్నారు. అందులో వారి దరఖాస్తు యొక్క అపాయింట్మెంట్ తేదీ ఇంకా వెయిటింగ్ లిస్టులో ఉన్నట్లు అందులో పొందుపరిచి ఉంది. కానీ సంబంధిత వికలాంగునికి ఎలాంటి సదరం సర్టిఫికెట్ లేకపోయినా సూపర్ స్పెషాలిటీలోని కొందరు వైద్యులు అతనికి తమ ఆమోదం తెలుపుతూ దరఖాస్తులో సంతకాలను పూర్తి చేశారు. వారు తమ దరఖాస్తులను తీసుకొని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకొని తమకు ఆమోదం తెలపాలంటూ తీవ్ర గందరగోల పరిస్థితిని సృష్టించారు. దీనికి ప్రధాన కారణం సంబంధిత వైద్య బృందానికి కనీస అవగాహన లేకపోవడం, తాము వ్యవహరించాల్సిన తీరుపై తెలుసుకోకుండా సంతకాలు చేసి మొత్తం వ్యవహారాన్ని చక్కబట్టారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత గందరగోళమైన పరిస్థితి నెలకొని ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు.

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారి

వైద్యులు వైద్య బృందానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కు సంబంధించిన విధివిధానాలను ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేయాల్సిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉన్నతాధికారి తీవ్ర నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. అవగాహన కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేయడంతో వైద్యులకు కనీస అవగాహన లేకుండా సదరంకు వచ్చిన వారిని ఆమోదం తెలిపి తమ చేతులు దులుపుకున్నారు. దీని ద్వారా వేల సంఖ్యలో వచ్చిన లబ్ధిదారులు తమకు సర్టిఫికెట్ను జారీ చేయాలంటూ తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అంశానికి సంబంధించి పూర్తి అవగాహన కల్పించుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వారు తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించి ప్రజల ప్రాణాలతోనే చలగాటమాడుతున్న పరిస్థితి నెలకొంది.

## పార్టీ కోసం పనిచేసినా గుర్తించలేదంటూ

### టిడిపి మహిళా కార్యకర్త ఆవేదన

### తన ఆవేదనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన మహిళా కార్యకర్త లక్ష్మి



అనంతపురం, మేజర్ న్యూస్ : పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేసిన గుర్తించకుండా అవమాన పరుస్తున్నారని మహిళా కార్యకర్త తన ఆవేదనను సోషల్ మీడియాలో శుక్రవారం పోస్ట్ చేసింది. గుంతకల్లు పట్టణంలో టిడిపి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి పార్లమెంట్ మహిళా కార్యకర్త లక్ష్మి అనే మహిళను పిలువలేదని ఆమె వెళ్లి అక్కడి నాయకులను ప్రశ్నించింది. దాంతో మీకు ఎటువంటి క్యాడర్ లేదు ఎందుకు పిలవాలని మహిళను కొందరు టిడిపి నాయకులు అన్నట్లు ఆమె ఆరోపించింది. అంతేకాకుండా నిన్న జరిగిన పవన్ కుమార్ పుట్టినరోజు వేడుకకు ఆమె వెళ్లిందని దాంతో ఆమెను పిలవకుండా కార్యక్రమాన్ని చేస్తున్నట్లు వారు చెప్పారని ఆమె తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో పనిచేస్తామని గతంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు పని చేశామని ప్రస్తుతం టిడిపి కూటమి ఎమ్మెల్యే జయరామ అన్నకు తప్పకుండా పని చేస్తామని చంద్రబాబు ఏది చెబితే అది చేస్తామని, దాంతోపాటుగా తనకున్నటువంటి ఆవేదనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ విషయంపై మహిళా కార్యకర్తను వివరణ అడగగా పార్టీలో అనేక సంవత్సరాలు నుంచి పని చేస్తున్నామని గత ఎన్నికలలో కూడా అనేక గ్రామాలు తిరిగి టిడిపి గురించి ప్రచారం చేశామని అన్నారు. అంతేకాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక పోరాటాలు చేశామని తెలిపారు. అయినా కూడా గుర్తించకుండా పార్టీలో అవమాన పరుస్తున్నారని పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదని, టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్ ఆమెను దూషించినట్లు ఆమె తెలిపారు. ఈ విషయంపై బండారు ఆనంద్ ను వివరణ అడగగా ఆమెకు ఎటువంటి క్యాడర్ లేదని ఒక కార్యక్రమంలో ఆమెను స్టేజ్ పైకి పిలవలేదని, పార్టీని గబ్బు పట్టించడానికి ఈ విధంగా చేస్తున్నట్లు తెలిపారు. టిడిపిలోని మహిళ కార్యకర్తలకు ఎల్లప్పుడూ గౌరవం ఇస్తామని పార్టీని గబ్బు పట్టించాలని చూస్తే సహించమని అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులపై తీర్మానం

### ఆసుపత్రి అభివృద్ధి కమిటీ



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం నందు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులపై ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంపీపీ లక్ష్మీదేవి సోమనాథ్ రెడ్డి కన్వీనర్ మండల వైద్యాధికారి తరుణ సాయి అధ్యక్షతన మౌలిక వసతులపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సమావేశంలో చర్చించి తీర్మానించిన ముఖ్య విషయాలు ఆరోగ్య కేంద్రం నందు విద్యుత్ సౌకర్యం సరిగా లేనందున కంప్యూటర్లు ఫ్రిజ్లు తదితర పరికరాలు పాడైపోయాయని అలాగే డ్రైనేజ్ సిస్టం సరిగా లేనందున వర్షపు నీరు బయటికి వెళ్లకుండా ఆసుపత్రి ప్రాంగణంలోనే నీరు నిలబడుతుందని నీరు నిలబడడం వలన అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు అంతేకాకుండా ఆసుపత్రి పై పెచ్చులు ఊడిపోయి ప్రమాదకరంగా మారాయని అన్నారు. అలాగే ఆసుపత్రి నందు జరిగే సమావేశాలకు భవనం లేనందున చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఈ ఆసుపత్రి నందు పలు సమస్యలను పై స్థాయి అధికారులు కలెక్టర్ ఎమ్మెల్యే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దృష్టికి తీసుకుపోవాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చర్చించి తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టి, ఎంపీడీవో రఘు రామారావు, వైద్య సిబ్బంది, సర్పంచ్ లు వురాల కుమార్, జ్యోతి, విరుపాక్షి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పశుగణన పశుసంపద పరిరక్షణకే కాకుండా అభివృద్ధికి దోహదపడుతుంది

కుందుర్పి, మేజర్ న్యూస్ : పశుసంపద పరిరక్షణకే కాకుండా అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమం అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 28 వరకు జరుగుతుంది. అందులో భాగంగా మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి అధ్యక్షతన, పశువైద్యాధికారి ఏస్ ఎల్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో కూడా పశుగణన అభివృద్ధి చాలా అత్యవసరమని గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పశుగణన అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అందుకు సంబంధించిన గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాఖ సిబ్బంది మల్లికార్జున, ఉలిరాజు మాజీ కోఆప్షన్ సభ్యులు తాహిర్ బాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు, బసప్ప, బేల్దారి వెంకటేశులు, కురువ మరిస్వామి, డీలర్లు బలిజ శేఖర్, అంజినప్ప సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# చెప్పలేని ఆపార్ కష్టాలు

- విద్యాశాఖ ఆదేశాలతో విద్యార్థులకు ఆపార్ ఐడి జనరేట్
- విద్యార్థుల ఆధార్ అప్డేషన్ కాకపోవడంతో తలలు పట్టుకుంటున్న పాఠశాల హెచ్ఎంలు
- ఆధార్ కేంద్రాలకు పరుగులు తీస్తున్న విద్యార్థులు
- ఆధార్ కేంద్రాలలో పనిచేయని సర్వర్లు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు



కూడేరు, మెజర్ న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖ ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకువిద్యార్థులకు ఆఫర్ ఐడి జనరేట్ చేయమని ఆదేశాలు ఇవ్వడంతో, విద్యార్థులకు ఆపార కష్టాలు మొదలయ్యాయి. గతంలో విద్యార్థులకు చైల్డ్ ఐడి నంబర్ ఉండేది, తరువాత 11 సంఖ్య లు గల పెన్ నంబర్ ఇచ్చారు, ఇప్పుడు విద్యార్థులకు వన్ నంబర్ వన్ నేషన్ తో అపార్ ఐడి క్రియేట్ చేస్తున్నారు. అసలు సమస్య ఇక్కడి నుంచి మొదలవుతుంది. విద్యార్థులకు అపార్ ఐడి జనరేట్ చేయడానికి ఆధార్ కార్డులో పేరు, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, ఏ విధంగా అయితే ఉన్నాయో అదేవిధంగా స్కూల్ రికార్డులో కూడా ఉండాలి. రెండింటిలో మ్యాచ్ కాకపోతే అపార్ ఐడి జనరేట్ కాదు, మన జిల్లాలో 75% విద్యార్థులకు ఆధార్ కార్డులు,ఒకటి న్స్కూల్ రికార్డు లో ఒకటిగా తప్పులు ఉన్నాయి, వీటిని సరిచేయడానికి విద్యార్థులను ఆధార్ కేంద్రాలకు పంపిస్తున్నారు ఆధార్ కేంద్రాలలో విద్యార్థులకు పాఠశాలలో చదువుతున్న స్టడీ సర్టిఫికెట్ లో పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి ఆధార్ లో పుట్టిన తేదీ కరెక్షన్ చేయమని పంపిస్తున్నారు, కానీ వారు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ ఉంటేనే కరెక్షన్ చేస్తాము అని అంటున్నారు. డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేకుండా ఉండే విద్యార్థులు చాలామంది ఉన్నారు. ఇప్పుడు వాళ్లు సచివాలయం వెళ్లి అప్లై చేసుకుని తెచ్చుకోవడానికి రెండు నెలల సమయం పడుతుంది, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. జిల్లా ఆధార్ కేంద్ర ఇన్చార్జ్ నల్లపరెడ్డి వివరణ ఇస్తూ మాకు పైన ఆదేశాలు ఏ విధంగా అయితే ఉన్నాయో మేము ఆ విధంగానే చేస్తాము కచ్చితంగా డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ ఉండాలి లేకపోతే చేయలేము అని అంటున్నారు. ఒక విద్యార్థి తండ్రి ఆవేదన నా కూతురు కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నది, ఆధార్ కార్డులో పుట్టిన తేదీ తప్పుగా నమోదయింది, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేదు, లేకుంటే ఆధార్ కేంద్రంలో ఆధార్ అప్డేషన్ చేయమంటున్నారు, స్కూల్ రికార్డులో పుట్టిన తేదీ కరెక్షన్ చేయమని పాఠశాల హెచ్ఎం శ్రీదేవిని అడిగితే రికార్డులో చేయకూడదని మాకు పైనుంచి ఆదేశాలు ఉన్నాయి అని తెలిపారు. వీటికి తోడు ఆధార్ సర్వర్ సరిగా పనిచేయట్లేదు అని రోజుకు 10 నుంచి 20 వరకు విద్యార్థుల ఆధార్ కార్డు అప్డేషన్ చేస్తున్నామని సచివాలయ సిబ్బంది తెలియజేస్తున్నారు. ఇంకా రెండు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తుపాకుల కాల్పుల ఘటనలో
# 10మంది అరెస్టు..

▸▸ మొదటి పేజీ తరువాయి



చేస్తూ నేరాలకు పాల్పడే అలవాటు గల నేరస్థులన్నారు. షికారిపాలెం ముఠా నకిలి బంగారం అమ్మకం గురించి ముందుగానే తెలుసు కున్న నరేశ్ హైదరాబాద్కు చెంది న పులి అరవిందకుమార్ అనే వ్యక్తిని సంప్రదించి షికారి పాలెం ముఠా గురించి వారి పద్దతుల గురించి సమాచారం ఇచ్చినట్టు విచారణలో తేలిందన్నారు. సైబర్ క్రైంలో ఎథిన్వ్యాకర్(శాస్త్రసాంకేతిక కంప్యూటర్ ఇంటర్నేట్సోషియల్ మీడియాను ఆసరాగా చేసుకుని చట్టవ్యతిరేక పనులు చేసేవారు) అయిన అరవింద్ తన సహాయకులతో కలిసి నకిలి బంగారం విక్రయించే ముఠా గురించి రైడ్ చేయాలని ప్రణాళికను సిద్ధం చేశారన్నారు. వీటి ద్వారా ఈ నకిలి బంగారం ముఠా గురించి ప్రజలలో అవగాహన కల్పించడానికి తన ఏకేసైబర్ న్యూస్ యూట్యూబ్ అప్లోడ్ చేయడంలో బాగంగా ఘటనను రికార్డు చేయాలనిప్లాన్ చేశారన్నారు. ఈ మేరకు 20-10-24న ఉదయం 9గంటల సమయంలో బత్తలపల్లి మండలం రామాపురం గ్రామం వద్ద షికారిపాలెం ముఠా, పులిఅరవింద్ బృందం సమావేశమైందన్నారు. ఈ సమావేశంలో నడిచి బంగారం విషయంకు సంబందించి రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో యూట్యూబర్ పులిఅరవింద్ కుమార్ సహాయకులు తమ వెంట తెచ్చుకున్న నకిలి తుపాకులతో కాల్పులు జరపగా భయాందోళనకు గురైన రెండు బృందాల సభ్యులు అక్కడి నుంచి పారిపోయారన్నారు. కేవలం ఈతు పాకులు బెదిరించడా నికి మాత్రమే ఉపయోగించే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.

### 10మంది అరెస్టు...రెండు కార్లు, నకిలీతుపాకులు స్వాధీనం...

రామాపురం కాల్పుల ఘటనకు సంబంధించి 10 మందిని అరెస్టు చేయగా ఇద్దరు పరారిలో ఉన్నట్టు ఎస్పీ రత్న తెలిపారు. కాగా అన్నమయ్యజిల్లా షికారి పాలెంకు చెందిన రాణాబాబురావు అలియాస్ నూర్, పోమరి విలాస్ అలియాస్ ఇలాచిలు పరారిలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకో వడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసినట్టు తెలిపారు. వీరి నుంచి రెం డు కార్లు, రెండు నకిలితు పాకులు, 19 నకిలిప్లాస్టిక్ బుల్లెట్లు(కాల్చితే శబద్ధంవచ్చేవి మాత్రమే) సుమారు రెండు కేజీల నకిలిబంగారు పూసల చైను, వాకిటాకీ, ఒక మైకు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. కేసును అతితక్కువ సమయంలో చేదించడంలో కృషిచేసిన ధర్మవరం రూరల్, ధర్మవరం వన్టౌన్, టూటౌన్ సీఐలు ప్రబాకర్, నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప, బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్, పోలీసు సిబ్బందిని ఎస్పీ అబినందించారు.

## ప్రారంభమైన అఖిల భారత పశుగణన కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బెలుగుప్ప తాండా గ్రామంలో 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాలిబాయి భర్త గంగ్యానాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించగా ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాయకులకు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారి మాట్లాడుతూ ఏ ఏ గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, ఎన్యు మారేటర్లు గ్రామానికి వచ్చినప్పుడు సహకరించి సమాచారం ఇవ్వాలని తద్వారా పశుగణన కార్యక్రమం విజయవంతం అవుతుందని ఈ కార్యక్రమానికి రైతులు సహకరించాలని రైతులను అధికారులు కోరారు. ఈ కార్యక్రమం శుక్రవారం రోజు మొదలై ఫిబ్రవరి 28వ తేదీ 2025 వరకు అనగా నాలుగు నెలల పాటు కార్యక్రమం కొనసాగుతుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, పశువర్ధక సహాయకులు, వెటర్నరీ అసిస్టెంట్స్ టిడిపి నాయకురాలు లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తరలింపు

### తనిఖీ చేసిన రెవెన్యూ అధికారులు ఏపీఐసీ అధికారులు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని జోడు లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న గుట్టభూమి 535 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని గుర్తుచప్పుడు కాకుండా తరలిస్తూ ఉన్నారు. సమాచారం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారులు మరియు ఏపీఐసీ అధికారులు అక్రమంగా మట్టిని తరలించిన గుట్ట ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. రాత్రి,పగలు తేడా లేకుండా రోజుకు 200 ట్రాక్టర్ల మన్నును ట్రాక్టర్ మన్ను రూ.1500లకు అక్రమంగా అమ్ముకుంటున్నారు, వీటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పరిశీలించిన వారిలో కూడేరు మండల డిప్యూటీ తహసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్, కూడేరు వీఆర్వో కర్ణం రమేష్, ఏపీఐసీ అధికారి షేక్షావలి గుట్ట ప్రాంతాన్ని పరిశీలించారు.

## నాయిబ్రాహ్మణులకు దేవాలయాల్లో ప్రాధాన్యత ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేసిన నాయిబ్రాహ్మణులు



శెట్టూరు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, నాయిబ్రాహ్మణుల సంఘం సభ్యులు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి వర్యులు నాయీబ్రాహ్మణలకు దేవాలయాల్లో ప్రాధాన్యత ను కేటాయించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి నియోజకవర్గం నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు పాలాభిషేకం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని అన్నారు. నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టు బడి ఉన్నామని తెలియజేశారు.

## 27 వరకు ఉచిత డీఎస్సీ శిక్షణ దరఖాస్తు గడువు పొడిగింపు

### జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, సాధికారత అధికారి కుష్బూ కొఠారి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వము సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా నిరుపేద ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజన సదుపాయాలతో కూడిన డీఎస్సీ కోచింగ్ కు పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రైవేటు శిక్షణ సంస్థలను గుర్తించి వాటి ద్వారా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, వీటికోసంశిక్షణా సంస్థల యజమానులు ,అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు గడువును ఈనెల 27 వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారత అధికారి కుష్బూ కొఠారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మరికొంత కాలం గడువును పొడిగించవలెనన్న ఉద్దేశముతో ఈనెల 27వ తేదీ లోపు దరఖాస్తు చేసుకొనుటకు వీలుగా జ్ఞానభూమి వెబ్ పోర్టల్ లో సేవలను అందుబాటులో ఉంచడం జరిగిందని, ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు, శిక్షణ సంస్థల యాజమాన్యాలు సద్వినియోగం చేసుకోవాలనీ ఆమె తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### పాల్గొన్న సీఐ చిన్న గౌస్

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాల నందు ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్, ఎస్సై శివ, కార్యక్రమంలో పాల్గొనగా, ఎస్ ఓ నాగరత్నం బాయి ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ఆసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందని తెలిపారు. గతంలో ప్రత్యేక భద్రత దళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే బాధ్యతలను కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్సు సిఆర్పిఎఫ్ బలగాలు నిర్వహిస్తుండేవి, 1959 అక్టోబర్ 21 న పంజాబ్ చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దులలో విధులు నిర్వహిస్తుండగా చైనా రక్షక బలగాలు సియాచెన్ భూభాగం ను ఆక్రమించుటకు ప్రయత్నిస్తుండడంతో సిఆర్ పిఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా పోరాడి ఈ పోరాటంలో పదిమంది సి ఆర్పి ఎఫ్ ప్రాణాలు వదిలారు, దానికి గుర్తుగా ఇప్పటికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన ఇక్కడ అన్ని రాష్ట్రాల పోలీస్ బృందం నివాళులర్పిస్తుంటారని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థినులు సైబర్ క్రైమ్ గురించి, ఆన్లైన్ మోసాల గురించి, పోలీస్ అమర వీరుల గురించి కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయంలో స్టోర్డీలర్లతో సమీక్ష సమావేశం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక తహసిల్దార్ కార్యాల యం నందు ప్రతినెల స్టోర్ డీలర్లతో జరిగే కోఆర్డినేట్ సమావేశం తహసిల్దార్ షర్మిల, సిఎస్డిటి డిఏం భాష ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్లతో అధికారులు మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తేదీ నుండి 17వ తేదీ వరకు 90% రేషన్ సరుకులు కచ్చితంగా పంపిణీ చేయాలని, కొత్త రేషన్ షాప్ కు బోర్డు పెట్టాలని, బోర్డులో డీలర్ పేరు, సెల్ నెంబర్ , అలాగే సి ఎస్ డి టి అధికారి పేరు, ఫోన్ నెంబర్ ఉండాలని, రేషన్ షాపులను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉండవలెనని, గ్రామంలో ఎండియు ద్వారా ప్రతి ఇంటికి రేషన్ అందిం చాలని, ప్రభుత్వం కేటాయించిన రేషన్ రేట్లు ప్రకారం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డీలర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్లు పాల్గొన్నారు.

## పెన్నహొబిలం హుండీల ఆదాయం రూ.29లక్షల70వేలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీల్లో ఆదాయాన్ని శుక్రవారం లెక్కించినట్లు ఆలయ కార్యనిర్వహ ణాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. స్వామి దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో ఆరు శాశ్వత హుండీల్లో సమర్పించిన నగదు కానుకలను లెక్కించినట్లు వెల్లడించారు. 144 రోజుల్లో భక్తులు ఆరు శాశ్వత హుండీలో వేసిన మొత్తాలను ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కించినట్లు ఆలయ అధికారి వెల్లడించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి పర్యవేక్షణలో హుండీలను తెరిచి నగదు కానుకలను లెక్కించగా ఆలయానికి రూ.29,70,873లక్షల ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు. హుండీ లెక్కింపుల్లో గుంతకల్లు హనుమాన్ సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.





## పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్‌ను కలిసిన అధికారులు

### ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయాలంటూ పిలుపు

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా విజిలెన్స్ ఎస్పీ గా బాధ్యతలు తీసుకున్న వై.బి.పి.టి.ఏ.ప్రసాద్, విజిలెన్స్ సి.ఐ శ్రీనివాసులు, అనంతపురం క్యాంప్ కార్యాలయంలో, రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ని, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్‌ను గౌరవ పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం అనంతపురం హంద్రీనీవా 7వ డివిజన్ ఈ.ఈ గా బాధ్యతలు తీసుకున్న జి.శ్రీనివాసులు, విద్యుత్ శాఖ అనంతపురం ఏ.ఈ. సోమశేఖర్ అనంతపురం క్యాంప్ కార్యాలయంలో, రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మని గౌరవపూర్వకంగా కలవడం జరిగింది. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా రైతులకు సకాలంలో ట్రాన్స్ఫార్మర్లు అందించేందుకు చొరవ చూపాలని కోరారు.

## అనంతపురం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి

### పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తో ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి

### కర్నూలుకు వెళ్లి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి భరత్ ని కలిసిన దగ్గుపాటి

### ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు పై చర్చించిన మంత్రి, ఎమ్మెల్యే



### అనంతపురం వచ్చి అన్ని అంశాల గురించి చర్చిద్దామన్న మంత్రి భరత్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి.. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. టీజీ భరత్ ను అనంతపురం జిల్లా ఇన్ ఛార్జి మంత్రిగా నియమించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆయన్ని కర్నూలు నగరానికి వెళ్లి కలిశారు. అనంతపురం నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణతో కలిసి మంత్రి కార్యాలయంలో టీజీ భరత్ తో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గంతో పాటు పలు అంశాల గురించి చర్చించారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయన్నారు. అనంతపురం నగరంలో కూడా మహిళలు ఎక్కువ మంది ఉన్నారని.. వారు పని చేసేందుకు ఉత్సాహంగా ఉన్నా.. సరైన ఉపాధి లేదన్నారు. అందుకే అనంతపురంకి సమీపంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. వేల మందికి ఉపయోగపడే అవకాశం ఉందన్నారు. మరోవైపు ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి.. చిన్న, సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి తీసుకొచ్చిన అన్ని అంశాలపై మంత్రి భరత్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అనంతపురం వస్తానని అక్కడ అన్ని అంశాలు చర్చించుకుందామని భరత్ తెలిపారు.




# వైద్యం చేయడంలో.. షరా మామూలే!

### వైద్యుల నిర్లక్ష్యంపై కథనం రావడంతో తూతూ మంత్రంగా సమావేశాలు

### ఇకమీదట అలా జరగదని ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్య దినపత్రికకు ఎక్స్‌ప్లినేషన్ లెటర్

### అయినా సమయపాలన పాటించడంలో వైద్యులు అదే నిర్లక్ష్యం

### వైద్యులపై చర్యలు తీసుకోవడం మా బాధ్యత కాదంటూ చేతులెత్తేస్తున్న సూపరింటెండెంట్

### ఆసుపత్రిలో మల మూత్ర విసర్జనకు వెళ్లాలంటే ఒకరు కాపలాగా బయట ఉండాల్సిందే

### చీకటి పడగానే మూతపడుతున్న ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్

**గుంతకల అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ ఆసుపత్రిలో కాసుల వర్షం కురిపించలేక అనేక మంది పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళుతుంటారు. లక్షల్లో జీతాలు తీసుకునే వైద్యులు సరైన వైద్యం అందించి కాపాడాల్సిన కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి పై తక్కువ ప్రైవేట్ ఆసుపత్రులపై మక్కువ అన్నా రీతిలో ప్రభుత్వ వైద్యులు తీరు ప్రస్తుతం ఉంది. అంతేకాకుండా పేరుకే ఎంతో పేరుగాంచినటు వంటి ప్రభుత్వ ఆసుపత్రిలో కేవలం మలమూత్ర విసర్జనకు గల గదులకు తలుపులు కూడా సరిగ్గా లేకపోవడం ఎంత దారుణమో చూడవచ్చు. వివరాల్లోకి వెళ్తే...

> **వైద్యులపై చర్యలు తీసుకోవడం మా బాధ్యత కాదు**
>
> వైద్యుల నిర్లక్ష్యంపై కథనం వచ్చినా రోజు వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసుకొని వారికి నిర్లక్ష్యం వీడి పనులు చేయాలని చెప్పాం. వారిపై చర్యలు తీసుకోవడం మా బాధ్యత కాదు అది మా పై అధికారులు తీసుకోవాలి. ఆస్పత్రిలో బాత్రూంల యొక్క తలుపులు మరియు కొన్ని పనుల గురించి పై అధికారులకు లేఖలు పెట్టాం పెట్టాం.
>
> **అజేంద్రరావు,** ఆసుపత్రి సూపరింటెండెంట్

### వంద పడకల ఆసుపత్రిలో అదే నిర్లక్ష్యం

గుంతకల్ పట్టణంలోనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వంద పడకలు ఉన్న వంద శాతం నిర్లక్ష్యం గా కొందరు వైద్యులు ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆసుపత్రిలో కొందరు వైద్యుల సమయపాలన పాటించడం లేదని మధ్యాహ్నం 12:30 కాగానే కొందరు వైద్యులు ఇళ్లకు మరికొందరు



మరమ్మత్తులకు చెందిన మలమూత్ర విసర్జన గది

వారికి సంబంధించిన ప్రైవేటు క్లినిక్‌లకు వెళ్తున్నారని, కొందరిని వారికి చెందిన ప్రైవేట్ క్లినిక్ లకు రేఫర్ చేస్తున్నారని **ఈ నెల 18వ తేదీన సూర్యదిన పత్రికల్లో కథనం వెలువడింది.** దానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ అదే రోజు వైద్యులతో తూతూ మంత్రంగా సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం వీడి పనులు చేయాలని హెచ్చరించారు. దాంతో పాటుగా దినపత్రికకు ఎక్స్‌ప్లీనేషన్ లెటర్ కూడా ఇచ్చారు. అయినా కూడా కొందరు వైద్యులలో మార్పు రాకుండా అదే నిర్లక్ష్యంగానే



మధ్యాహ్నం 1 గంట సమయంలో తలుపులు వేసిన ఓపి గదులు

వ్యవహరిస్తున్నారు. సమయపాలన పాటించడం లేదు మరియు ప్రభుత్వ ఆసుపత్రి కన్నా ప్రైవేట్ ఆసుపత్రుల వైపే మక్కువ చూపిస్తున్నారు.

### మలమూత్ర విసర్జనకు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే

ఏరియా ఆసుపత్రిలో ఉండేటువంటి మలమూత్ర విసర్జన గదులకు చెందిన తలుపులు మరమ్మత్తులకు చెందడంతో ఎవరైనా మలమూత్ర విసర్జనకు లోపలకు వెళ్తే బయట కాపలాగా మరొకరు ఉండాల్సిందే. అంతేకాకుండా లోపలికి వెళ్లాలి అంటే ముక్కులు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎంతో పేరుగాంచిన ఆసుపత్రిలో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడడం ఎంత దారుణమో దీనిపట్ల అధికారులు నిర్లక్ష్యం ఎంతో కనులకు కనిపిస్తుంది. అంతేకాకుండా ఎంతో ఖర్చుతో ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ చీకటి పడగానే తలుపులు వేస్తున్నారు ఇదేమిటని అడిగితే సిబ్బంది కొరత వల్ల ఈ విధంగా చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## మెడికల్ కళాశాలకు ఏ అవసరం ఉన్నా నేనున్నాను.. : ఎమ్మెల్యే దగ్గుపాటి

### పీజీ విద్యార్థులు..భవిష్యత్తులో ప్రముఖ డాక్టర్లుగా మీరు సాధించాలి

### వైద్యులంతా సేవా భావంతో ఉండాలని నా వైపు నుంచి విజ్ఞప్తి

### మెడికల్ కళాశాలలో పీజీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే లో ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం సర్వజనాసుపత్రి, మెడికల్ కళాశాలకు ఏ అవసరం ఉన్నా.. నేను కచ్చితంగా దానిపై స్పందిస్తానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన పీజీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే లో ఆయన ఎంపీ అంబికా లక్ష్మీనారా యణతో కలిసి పాల్గొన్నారు. మెడికల్ కళాశాల బృందం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అనంతపురం సర్వజన ఆస్పత్రిలో ఉన్న సమస్యలను మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని అన్నారు. 28 కోట్ల రూపాయలతో భవనాలు కూడా నిర్మిస్తున్నట్లు వివరించారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ త్వరితగతిన చేపట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని దగ్గుపాటి అన్నారు. పీజీ విద్యార్థులంతా భవిష్యత్తులో ఒక మంచి వైద్యులుగా సమాజంలో గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. వైద్యులుగా సేవాభావాన్ని కలిగి ఉండాలని ఇది నా వైపు నుంచి విజ్ఞప్తి అని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పీజీ సీట్లు సాధించే దిశగా అందరం కలిసి పని చేద్దామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## యువత ట్రాన్స్‌పోర్ట్ రంగంలో రాణించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి



ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో టాక్స్ చెల్లిస్తున్నారన్నారు. వీటిలో మినహాయింపు అందించడం ద్వారా యువతకు పెద్ద ఎత్తున అవకాశాలు లభిస్తాయన్నారు. నేటి యువతలో నెలకొని ఉన్న అలసత్వం కారణంగా వివిధ ప్రాంతాలకు సంబంధించిన పర్మిట్లను ఉత్తర భారత దేశానికి చెందిన వారు సాధించుకుంటున్నారన్నారు. మల్టీ నేషనల్ కంపెనీలు కనీసం వారికి ఎలాంటి వాహనాలు లేకపోయినా మొత్తం ట్రాన్స్ పోర్ట్ రంగాన్నే శాసిస్తున్నారన్నారు. యువత నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి వ్యవహారం కొనసాగుతోందని... పెద్ద ఎత్తున యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అనేకమంది యువకులు ట్రాన్స్ పోర్ట్ రంగంలో రాణిస్తున్నారని, తమ తెలుగు రాష్ట్రాల యువత ఈ రంగం పై ఆసక్తి చూపడం లేదన్నారు. గుజరాత్ నుంచి బెంగళూరుకు బస్సు నడుస్తోందని, తమ ప్రాంతాలకు చెందిన వారు ఆయా ప్రత్యేక స్థానాలకు ఎందుకు బస్సులను నడపకూడదని ఆయన ప్రశ్నించారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ధోరణితో యువత తమలో దాగివున్న అసలైన పోటీ తత్వాన్ని విస్మరిస్తున్నారని తెలిపారు. నేటి యువతకు ట్రాన్స్‌పోర్ట్ రంగం ఎంతో తోడ్పాటు అందిస్తుందని వారు దానిని సద్వినియోగం చేసుకోవాలని జేసీ ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం

- మెప్మా బజార్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- మున్సిపల్ కార్యాలయం వద్ద మెప్మా బజార్ ఏర్పాటు
- మహిళా మార్టులు, మెప్మా బజార్ ల ఏర్పాటుకు చర్యలు : దగ్గుపాటి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మహిళా సంఘాల సభ్యులను ప్రోత్సహించే కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద మెప్మా బజార్ ను ఏర్పాటు చేశారు. దీనిని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. అక్కడ మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు, వస్త్రాలు, ఇతర పిండి వంటలను ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడడంతోపాటు సుస్థిర జీవనోపాధిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. మెప్మా బజార్ లు మరిన్ని ఏర్పాటుచేసి.. వారు తయారు చేసిన వాటిని కొనుగోలు చేసే విధంగా ప్రచారం కూడా చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు మహిళా మార్టులు అనంతపురం నగర పరిధిలో ఏర్పాటు చేసేందుకు సరైన భవనాలు చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన డిఎల్‌డిఓ



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ పరిధిలోని నానాదర్గా, మదనపల్లి రోడ్డు సచివాలయం, నిజాంవలి కాలనీ -1,2 సచివా లయాలను శుక్రవారం డిఎల్డిఓ పోలప్ప తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆయా సచివాలయా ల్లోని హాజర పట్టిక మూమెంట్ రిజిస్టర్లను డిఎల్ఈఓ తనిఖీ చేశారు. అందులో భాగంగా సిబ్బందితో సచివాలయాల పరిధిలో ప్రజలకు అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రతి ఒక్క ఉద్యోగి తమ బాధ్యతను తూచా తప్ప కుండా పాటించా లని ఆదేశించారు. మూమెంట్ రిజిస్టర్లు మీరు విజిట్ చేసే ప్రాంతాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి క్రమం తప్పక బయోమెట్రిక్ వేయాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా, మూమెంట్ రిజిస్టర్ నందు వివరాలు నమోదు చేయకపోతే వారి పై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

## మాస్టర్ మైండ్స్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాకు విశేష స్పందన

- 195 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీ సాయి మాస్టర్ మైండ్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య శిక్షణ సంస్థ, సీడాప్ సంస్థ ఛైర్మన్ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల కరస్పాండెంట్ డా.పి.బసవయ్య తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు టాటా , బీ న్యూ , ముత్తూట్ , ఐఐఎఫ్ ఎల్ , ఎస్ బీ ఐ , కో-జెంట్ ఈ సర్వీస్ మొదలైన కంపెనీలు పాల్గొనగా,349 మందికిపైగా అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఇందులో 195 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక పత్రాలు అందించి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సీడాప్ జేడీఎం సూర్యనారాయణ ,డీఎస్ డి ఓ ప్రతాప్ రెడ్డి , డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కల్యాణి, కళాశాల కరస్పాండెంట్ డా.పి.బసవయ్య , ప్రిన్సిపల్ సతీష్ నాయక్ ,ప్లేస్మెంట్ ఆఫీసర్లు మహేష్ , నారాయణస్వామి, కంపెనీల ప్రతినిధులు స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పండమేర వంక ఉధృతితో ముంపుకు గురైన నగర శివారులోని కళాకారుల కాలనీలో 70 మంది వరద బాధిత కుటుంబాలకు రేమా చర్చి పాస్టర్ వి.మనషే ఆధ్వర్యంలో శుక్రవారం దుప్పట్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాస్టర్. జి.ఆర్. ఆనంద్, ప్రసన్న , స్టాఫ్‌నర్స్, స్థానిక టిడిపి నాయకులు శ్రీనివాసులు హాజరై బాధితులకు దుప్పట్లు అందచేశారు. పకృతి వైపరీత్యంతో నష్టపోయిన కుటుంబాలకు చేయూతగా దాతలు ఏఎస్ఐ బాలరాజు, ఏఎస్ఐ, జెడ్పి రిటైర్డ్ సూపరింటిండెంట్ ఈటె ఇశ్రాయిల్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరు బ్రదర్ సుధీర్ కుమార్ ముందుకు వచ్చి దుప్పట్లు అందించడం హర్షనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేమా చర్చి సభ్యులు నరసింహులు, వరపుత్రలు పాల్గొన్నారు.

### చెన్నేకొత్తపల్లిలో ఐదేళ్ల పాటు

# తోపుదుర్తి భూ మాఫియా నడిచింది.!

- డాబాని రెవెన్యూ కార్యాలయంగా, పంచాయతీకి అడ్డాగా మార్చారు - వారి భూదాహం వలన ఎంతో మంది నష్టపోయారు...
- వారందరికీ న్యాయం చేస్తాం : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత - చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం..



**రామగిరి మేజర్ న్యూస్:** చెన్నేకొత్తపల్లి ఐదేళ్ల పాటు తోపుదుర్తి భూ మాఫియా రాజ్యమేలిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా గురువారం చెన్నేకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆర్డీఓ మహేష్, మండల అధికారులతో కలసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ బాధలు చెప్పుకున్నారు. ఎక్కడ చూసినా.. ఒకరి భూమి మరొకరిపై ఆన్‌లైన్‌లో మారిపోయిందని.. వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన సర్వేలో తప్పుల గురించి ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. చెన్నేకొత్తపల్లి- 42, న్యామద్దల - 15, ముష్టికోవెల - 4, నాగసముద్రం - 20, ప్యాదిండి - 19, మేడాపురం - 8, పులేటిపల్లి-20, కనుముక్కల - 21, వెల్దుర్తి - 1, గంగినేపల్లి - 7 ఫిర్యాదులు చొప్పున మొత్తం మండలంలోని అన్ని గ్రామాల నుంచి 157 వినతుల్ని, ఆర్డీఓ, ఎమ్మెల్యే సునీత స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఒపికగా సమస్యలు విని.. వాటిలో ఏమైనా తక్షణమే పరిష్కరించే వీలుందేమో చూడాలని అధికారులకు సూచించారు. లేదంటే నిర్ణీత గడువులోగా వారి వినతులపై స్పందన ఉండాలన్నారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ రైతుల బాధలు వింటుంటే.. గత ప్రభుత్వంలో వ్యవస్థ ఎంత దారుణంగా పని చేసిందో అర్థమవుతోందన్నారు. రైతులు తమ భూమి రికార్డులు మార్చేశారని.. అధికారులు చుట్టూ తిరిగితే పట్టించుకోరని.. పోలీసుల వద్దకు వెళ్తే తమకు సంబంధం లేదని ఇలా వేధింపులకు గురి చేశారన్నారు. ముఖ్యంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అతని సోదరులు చెన్నేకొత్తపల్లిలో అనేక భూ ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. ఎన్నో పంచాయతీలు చేసి భూములు కాజేశారన్నారు. డాబానే రెవెన్యూ కార్యాలయంగా, పంచాయతీలకు అడ్డాగా మార్చేశారన్నారు. భూములు ఇష్టానుసారం ఆన్ లైన్ లో పేర్లు మారిపోవడానికి చెన్నేకొతపల్లి-2 వీఆర్ఓ మహేశ్వర్ రెడ్డి కారణమని.. అలాంటి వ్యక్తిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు. పైగా ఆయనకు పుట్టపర్తి ప్రాంతంలో పోస్టింగ్ ఎలా ఇస్తారన్నారు. తోపుదుర్తి సోదరుల భూ మాఫియాను మొత్తం బయటకు తీస్తామని.. బాధితులకు న్యాయం చేస్తామని సునీత అన్నారు..

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకుందాం - కొత్త సభ్యులను చేర్పిద్దాం

- టిడిపి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప



**హిందూపురం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం అనగా 26-10-2024 నుండి హిందూపురం పార్లమెంటు పరి ధిలో అన్ని నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 2024-26 కార్యక్రమం మొదలవుతుందని, అయితే నాయకులు ,కార్యకర్తలు మన కుటుంబ సభ్యులతో సహా ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకుందామని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్డే అంజనప్ప శుక్రవారం ఓ ప్రకటనలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బాధ్యతగా ప్రతి ఊరు వాడ పట్టణ ప్రజలకు అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు చేయించాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న వ్యక్తికి ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఐదు లక్షల ఇన్సూరెన్స్ సొమ్మును వారి ఇంటికి చేర్చడం జరుగుతుందని అదేవిధంగా కార్యకర్తల కు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వాట్సాప్ లో 9053419999 లేదా 9134100009 నంబర్ ద్వారా (లేదా) టెలిగ్రామ్ లో మై టిడిపి బాత్ ద్వారా సభ్యత్వ నమోదు చేయవచ్చు అన్నారు. కావున అన్ని నియోజకవర్గంలోని మండలాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు అందరు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని, కార్యక్రమంలో భాగంగా తమ తమ విభాగాలలో అత్యధిక సభ్యత్వా లను నమోదు చేయించాలని వడ్డే అంజనప్ప పిలుపునిచ్చారు.

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో 68వ రాష్ట్రస్థాయి అండర్ 14 బాల, బాలికల ఫుట్బాల్ క్రీడా పోటీలు పట్టణంలో స్థానిక ఎంజిఎం పాఠశాల క్రీడా మైదానం నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి వివిధ జిల్లాల నుండి 520 మంది ఫుట్బాల్ క్రీడాకారులకు సంబంధించి భోజన వసతి, మెడికల్, గ్రౌండ్స్ ప్రిపరేషన్ అన్నింటిని ఎమ్మెల్యే బాలకృష్ణ సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, ముందుగా జాతీయ క్రీడా పతాకాన్ని, తర్వాత ఎస్జీఎఫ్ క్రీడా పథకాన్ని అతిథులు ఎగురవేశారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులు చేసిన మార్చ్ ఫస్ట్ అందర్నీ ఆకట్టుకుంది. క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలు మూడు రోజులపాటు జరగనున్నాయి. శాంతికి చిహ్నమైన శాంతికపోథాలను ఎగరవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, కౌన్సిలర్ డిఈ రమేష్, హిందూపురం ఫుట్బాల్ సంఘ అధ్యక్షులు జేవి అనిల్, ప్రధానోపాధ్యాయులు సామ్రాజ్యం, ఎంఈఓ గంగప్ప, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ మొరార్జీ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లోకనాథ్, ఆర్ డి టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, ఏపీ రాష్ట్ర ఫుట్బాల్ సంఘము ఉపాధ్యక్షులు వేణుగోపాల్, టోర్నమెంట్ అబ్జర్వర్ అనిల్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి వెంకటేష్,కోశాధికారి రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు సురేష్ కుమార్,రామకృష్ణ వ్యాయామఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# విద్యార్థులు పోలీసుల సేవల గురించి తెలుసుకోవాలి

**పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం...**



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులు పోలీసులు విధులు ఎలా ఉంటాయి.. వారు ఎన్ని సేవలందిస్తున్నారన్నది తెలుసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం చెన్నేకొత్తపల్లి సర్కిల్ పోలీసులు స్థానిక కేజీబివి పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన బాలికలను అభినందించారు. ఆర్డీఓ మహేష్, ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా బహుమతులు ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యార్థులు సాఫ్టే వేర్ లు, ప్రభుత్వ ఉద్యోగులు కావాలని చాలా మంది ఆశిస్తుంటారని.. ఇందులో తప్పేంలేదన్నారు. కానీ మీరంతా పోలీస్, ఆర్మీ, ఐఏఎస్, ఐపీఎస్ విభాగాల్లోకి రావాలన్నారు. దేశానికి, ప్రజలకు సేవ చేసే గొప్ప వృత్తి ఇది అన్నారు. విద్యార్థినిలు కూడా పోలీసు రంగంలోకి ఎక్కువగా రావాలన్నారు. మనం ప్రశాంతంగా ఉండేందుకు పోలీసులు త్యాగం చేస్తున్నవి ఎన్నో ఉన్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం.. విజేతలుగా అలవెన్స్ టీం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** క్రీడల వల్ల మానసిక ఉల్లాసం శారీర దృఢత్వం పెంపొందించుకోవచ్చు అని హిందూపురం టిడిపి పార్లమెంట్ కార్యదర్శి నీరగంటి చంద్ర, స్థానిక తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సి సి హరి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఒక నెల రోజుల నుండి క్రికెట్ టోర్నమెంటులో జరిగిన ఫైనల్ లో ఎలవెన్స్ టీం కప్పు విజయతలగా గెలుపొందారు సోమందేపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంటులో జరిగిన థలా వర్సెస్ సోమందేపల్లి ఎలెవెన్స్ టీమ్ తలపడ్డాయి. 16 ఓవర్లలో మొదట బ్యాటింగ్ చేసిన థలా ఎలెవెన్స్ జట్టు 74 పరుగులకు ఆల్ ఔట్ ఐంది, గెలుపే లక్ష్యంగా దిగిన ఎలెవెన్స్ జట్టు 12.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసి విజేతగ నిలిచారు,ఈ టోర్నికి అతిథులుగ విచ్చేసిన హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్సి నీరుగంటి చంద్రా,తోగట వీర క్షత్రీయ సంఘం అద్యక్షుడు సిసి హరి విన్నర్ విజేతలకు, రన్నర్స్ కు కప్పులు అందించారు, విన్నర్ టీంకు 30 వేల నగదును రన్నర్స్ టీంకు 20వేల నగదును క్రికెట్ టోర్నీ నిర్వాహకుడు అందజేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా టోర్నీ నిర్వహించినందుకు నిర్వాహకులైన జబీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వడ్డి సూరి, సీనియర్ పాత్రికేయులు బోయ శ్రీనివాసులు, సుధీర్ రెడ్డి, హెూటల్ మహేష్, ఆది, రుక్సానా జువెలర్స్ షాషా, మద్దిలేటి, మనోజ్, ఆనంద్, అఖిల్ తదితర క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.

# వెలగమేకలపల్లిలో ఎద్దుల బండి పోటీలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని వెలగమే కలపల్లి గ్రామంలో శుక్రవారం మొట్టమొదటిసారిగా ఎద్దుల బండి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు హాజరై రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. పోటీలో పాల్గొనే ఎడ్ల పండ్లను లాటరీ పద్ధతి ద్వారా ఎన్నిక చేసి మొదలుపెట్టారు. వంక గంగమ్మ దేవాలయం పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు . వెలగమేకలపల్లి నరసిహులు, గుడిపల్లి రంగప్ప తెలిపారు ఎడ్ల బండ్ల పోటీలలో పాల్గొనడానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఆసక్తి గలవారు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమాలు తిలకించడానికి పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరాముడు, డివి ఆంజనేయులు, మాజీ ఎంపీపీ వెంకటేష్, మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, నీరగంటి చంద్ర, గోవిందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రమేష్ బాబు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు గడువు పెంపు - ప్రిన్సిపాల్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం బి.ఎ, బీకాం, బిఎస్సిలలో స్పాట్ అడ్మిషన్ పొందడానికి ఈ నెల 26వ తేదీ వరకు గడు వెలిగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు గడువు పెంచినందుకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంతకు మునుపు రిజిస్ట్రేషన్ చేయించు కోని విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకొని అనివార్య కారణాల రిత్యా కళాశాలలో చేరకుండా వున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ స్పాట్ అడ్మిషన్లలో చేరిన వారికి ప్రభుత్వం నుంచి లభించే ఎలాంటి స్కాలర్ షిప్పులు లభించవని తెలిపారు. బిఎ పొలిటికల్ సైన్స్‌బీకాం కంప్యూటర్స్‌బీ బిఎస్సి కంప్యూటర్స్ లో చేరుటకు స్పాట్ అడ్మిషన్ లో సదుపాయం ఉన్నందున ఆసక్తి కలిగి కళాశాలలో చేరదలచిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 26వ తేదీలోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరయి, తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చుదిద్దుకోగలరని తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి గ్రామసభ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెన్నాపురం గ్రామంలో అధికారులు గ్రామ సభ నిర్వహించి సమస్యల పరిష్కారానికి గ్రామసభ నిర్వహించామని అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం చిన్నాపురం గ్రామంలో గ్రామ సభలో భాగంగా గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో భూ సమస్యల పరిష్కారం కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ నరసింహులు మాట్లాడుతూ రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి రెవెన్యూ అధికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంనకు వీఆర్వో రామకృష్ణ, సర్వేయర్లు వినోద్ రెడ్డి, సౌమ్య, భాస్కర్, గ్రామ ప్రజలు చెన్నాపురం ఆంజనేయులు, మారుతి, ముత్యాలప్ప, సీనప్ప తదితరులు పాల్గొన్నారు.

# పశుగణను పకడ్బందీగా చేపట్టాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** పశుగణన కార్యక్రమాన్ని ఈనెల 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 22వతేదీ వరకు జరుగుతుందని, వీటిని పకడ్బందీగా చేపట్టాలని ఆర్డీఓ మహేశ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఆర్డీఓమహేశ్, కమిషనర్ ప్రమోద్ కుమార్ల చేత పశు సంవర్ధకశాఖ అధికారులు గోడపత్రికలను విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీఓమాట్లాడుతూ.... పాడిరైతుల కుటుంబాల నుసంబంధిత అదికారులు సందర్శించి పశుగణనను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పశువులు, గొర్రెలు, మేకలు, గేదెలు తదితర వాటితోపాటు కోళ్లు పక్షులతో సహా 16 రకాలు పెంపు జంతులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిం చాలన్నారు. పశుగణన ప్రక్రియ పశుసంవర్ధక రంగంపై ఆదారపడిన కుటుంబాల జీవనోపాదికి ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలోపశుసంవర్ధక శాఖుపసంచాలకులు చంద్రశేఖర్, పశుసంవర్ధకశాఖ ఏడీ వీరభద్రయ్య, పశ్వైవైద్యాధికారి శేఖర్ పాల్గొన్నారు.

# ధర్మవరంనుంచి రావులచెరువు కెనాల్ వరకు జంగిల్ క్లియరెన్స్

**-10కిలో మీటర్ల మేర రహదారికి మార్గం సుగుమం చేసినపరిటాల శ్రీరామ్**




**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం చెరువు నుంచి రావులచెరువు వరకు ఉన్న కెనాల్ జంగిల్ క్లియరెన్స్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధర్మవరం చెరువు కింద ఉన్న కెనాల్లో కంపచెట్లు, మట్టితో పూడుకుపోయింది. దీం తో కెనాల్ నుంచి పలు గ్రామాలకు– సాగునీరు వెళ్లకపోవడంతో ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత ప్రభుత్వంలో ఆయకట్టు రైతులు ఇరిగేషన్ అధికారులు, పాలకులకు ఎన్ని సార్లు విన్నవించినపట్టించుకున్న పాపాన పోలేదని రైతులు పేర్కొంటున్నారు. ఈ మేరకు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. దీంతోపరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకుటీడీపీనాయకులు ఎక్సవేటర్ల సహాయంతో కెనాల్లో 10 కిలోమీటర్ల వరకు ముళ్లకంపలను, పూడిక తీతను తొలగించారు. దీంతో ఆయా గ్రామాల రైతులు పరిటాలశ్రీరామ్ కు ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు.

# నూతన ఎస్సై బాధ్యతల స్వీకరణ

**-ఎస్సైకి పుష్పగుచ్ఛం అందజేసిన మండల నాయకులు**



**తాడిమర్రి మేజర్ న్యూస్:** నూతన ఎస్సైగా కృష్ణవేణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై కృష్ణవేణి ని తాడిమర్రి మండల తెలుగుదేశం నాయ కులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐకి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కూచి రాము, నిడిగల్లు సర్పంచ్ భూషణ్, జనార్ధన్ నాయుడు పాల్గొన్నారు.

# బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



కదిరిటౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టు లను వెంటనే భర్తీ చేయాలని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఈడీ, పీజీలు పూర్తి చేసిన ఎంతో మంది ఉద్యోగ అవకాశాలు లేక ఖాళీగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ లకు రోస్టర్ ప్రకారం భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా రాయలసీమ అధ్యక్షులు ఆర్ మధు నాయక్ ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో చాలావరకు ఎస్టీ ఎస్సీ విద్యార్థులకు ప్రత్యేకంగా గిరిజన విశ్వ విద్యాలయాన్ని, కేటాయించాలి ,హాస్టల్లో మౌలిక సదుపా యాలు కల్పించి వార్డెన్లు కూడా స్థానికంగా హాస్టల్లో ఉండే విధంగా చూడాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచారహక్కు చట్టంపై అవగాహన సదస్సు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చెవిటివారిపల్లి రైతు సేవాకేంద్రంలో శుక్రవారం ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారిని భారతీ నేతృత్వంలో రైతులకు వ్యవసాయ సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కదిరి ఏ.డి.ఏ సత్యనా రాయణ విచ్చేసి సమాచార హక్కు చట్టంపై వివరించారు. ఆయన మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా సమాచారం కోరి నప్పుడు 30 రోజు ల్లోగా అడిగిన సమాచారాన్ని అందజేయాలన్నారు. అధికార యంత్రాంగం పారదర్శకత, జవాబుదారితనం తీసుకురావడానికి ఈ చట్టం రూపొందించబడిన అన్నారు. అధికార యంత్రాంగాలు అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు పౌరులకు ఉన్న హక్కును చట్ట బద్ధం చేయడం కొరకు కేంద్ర సమాచార కమిషన్, రాష్ట్ర సమాచార కమిషన్ నెలకొల్పడం జరిగిందన్నారు. ప్రభుత్వం వాటి రంగాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఈ చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టంలో గల విధి విధానాలు సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రశాంతి, ప్రత్యూష ,అనసూయ, భాస్కర్ నాయక్, సాజాద్, మనిలతో పాటు సచివాలయ సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో అభివృద్ధికి కృషి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ పవిత్ర అన్నారు. హీరేహాళ్ మండల పరిషత్ కార్యాల యంలో నిర్వహించిన సర్వసభ్య సమా వేశం శుక్రవారం ఎంపీపీ పవిత్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ సర్పంచులు,ఎంపీటీసీలు సభ్యుల సహకారంతో మండల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. అనంతరం సభ్యులు తమ తమ పరిధిలో ఉండే సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఎంపీడీవో దాస నాయక్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అనిల్ కుమార్, పరిపాలన అధికారి బలరాం రావు, వైస్ ఎంపీపీ బళ్లారి లింగప్ప, ఎంపీటీసీ సభ్యులు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున, సర్పంచులు జాజరకల్లు శ్రీనివాస్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సర్పంచ్ లక్ష్మి, , ఎంపీటీసీ సభ్యురాలు అనిత, మల్లికెతి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఏకశిల విగ్రహ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణం లోని సూగు రు ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆంజనేయస్వామి ఏకశి లా విగ్రహ నిర్మాణా భివృద్ధికి 1లక్ష రూపాయలు విరాళంగా అందించి తమ భక్తిని చాటుకున్న ఈడిగ ఆదిలక్ష్మమ్మ. ఈ సందర్భంగా స్వర్గీయ ఈడిగ రామయ్య కుమారుడు స్వర్గీయ నరసింహప్ప సతీమణి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు, శ్రీనివాస్ అనేవారు శుక్రవారం ట్రస్ట్ సభ్యులకు 1 లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇదేవిధంగా శ్రీవారి శాశ్వతసేవా కర్తగా విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఏకశిలా ట్రస్ట్ చైర్మన్ వైసి చంద్ర శేఖర్. పేట వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాయల్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పశుగణనకు సంబంధించి కరపత్రాలు ఆవిష్కరణ

**తనకల్లు,మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా పశు గణనను శు క్రవారం నుంచి ప్రారంభించినట్లు పశువైద్యశాఖ సహాయ సంచాలకులు, తనకల్లు పశువైద్యాధికారి కేశవయ్య తెలిపారు. ఈ పశు గణనకు సంబంధించిన గోడపత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యశాల లో ఆవిష్కరించారు. దేశమంతా 21వ పశు గణన అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరు గుతుందని సహాయ సంచాలకులు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి పశువుల కలిగిన రైతులు సహకరించాలన్నారు. మండలంలో ప్రతి పాడి రైతు కుటుంబాన్ని సందర్శించి పశు గణన చేప ట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పశు గణన లో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు ఉంచుతారని తెలిపారు. ఈ పశు గణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాల తోపాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల పెంపుడు



జంతువులపై జాతుల వారీగా సమాచారాన్నిసేకరిస్తారన్నారు. ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిసస్తుం దన్నారు. ఈ కార్యక్రమన్నిఅందరూ సద్వినియోగపరు చుకోవాలని పశుసంవర్ధక శాఖ సిబ్బందికి సహకరిం చాలని పశువైద్యా ధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ పి.హరినాథ్ రెడ్డి , లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎస్ తహసిన్ భాను , వెటర్నరీ అసిస్టెంట్ పి విజయ్ కుమార్, ఏహెచ్ఎలు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి, యువత పెడదారిన పట్టకూడదు

## – ప్రతి పౌరుడికి పోలీసు వ్యవస్థపై కనీస అవగాహన ఉండాలి – సిఐ. రాజగోపాల్ నాయుడు

**హిందూపురం మేజర్ న్యూస్:** సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్న నేటి తరుణంలో సెల్ ఫోన్ వాడకాన్ని దుర్వినియోగం చేస్తూ విద్యార్థి ,యువత పెడదారిని పట్టకూడదని పట్టణ సీఐ కె రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక వన్ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విద్యార్థుల అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. బాధితులు సమస్య పరిష్కారం కోసమై పోలీస్ స్టేషన్ కి వచ్చినప్పుడు " రిసెప్షన్ సెంటర్ నుండి కేసుని ఎఫ్ఐఆర్ చేసే వరకు పోలీసులు చట్టపరంగా అనుసరించే విధానాలు, న్యాయస్థానాల ఆదేశానుసారం చేయాల్సిన విధులు, కొన్ని ఘటనల్లో పోలీసులు ఎదుర్కొనే సవాళ్లలో భాగంగా లైఫ్ జాకెట్ ని వాడే విధానం, స్టోన్ గార్డ్, పోలీస్ బైక్, షీ టీమ్స్ తదితర అంశాలపై వివరించారు. పోలీస్ స్టేషన్ అంటే 24 గంటలు ప్రజల కోసం తెరచి ఉంచబడే ఒక దేవాలయం అని, సత్వర న్యాయం కోసం ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి న్యాయం పొందవచ్చు అన్నారు. స్థానిక ఎన్.ఎస్. పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన దాదాపు 141 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్న ఈ



కార్యక్రమంలో యస్.ఐ లు శ్రీధర్, జయరామప్ప, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్. రంగనాయకులు, అధ్యాపకురాలు ఆశ, పోలీసు సిబ్బంది,మహిళా పోలీసులు పాల్గొన్నారు. పోలీస్ వ్యవస్థ పనితీరుని చక్కగా విశ్లేషణాత్మకంగా అర్థమయ్యే రీతిలో వివరించిన సి.ఐ కి విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన డీఎస్పీ



కదిరి, మేజర్ న్యూస్ :అమరవీరుల దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కదిరి డిఎస్పి శివనారాయణస్వామి ఆధ్వర్యంలో వారో త్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి 2500, రెండో బహుమతి 2000, బహుమతి 1500 చొప్పున ఆరుగురు విజేతలకు డిఎస్పి అందజేశారు, అనంతరం విద్యార్థుల ఉద్దేశించి డిఎస్పి మాట్లాడుతూ కళాశాలలో ఈవ్ టీజింగ్ నేరమని, ర్యాగింగ్, మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్యా ర్థుల జీవితం ప్రశ్నార్థక అవుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ ఎక్కువగా ఉందని, సెల్ ఫోన్ మంచి పనులకే ఉపయోగించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి ,ఎస్సై బాబ్జాన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గార్లదిన్నెలో పశుగణన పోస్టర్లు విడుదల

గార్లదిన్నె మేజర్ న్యూస్ మండల వ్యాప్తంగా పశుగణన కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారి రమేశ్ తెలిపారు . మండల కేంద్రంలో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. శు క్రవారం ఇందుకు సంబంధించిన పోస్టర్లు మండల పశు వైద్యాధికారి రమేశ్, ఎంపీడీవో యోగానందరెడ్డి ఏపీవో నాంచారమ్మ విడుదల చేశారు.

# రోడ్డు మరమ్మతు పనులు..



నల్లచెరువు, మేజర్ న్యూస్ : అకాల వర్షాల వల్ల మండల కేంద్రంలో కె.పూలకుంట బస్ స్టాప్ రహదారి, ఓరువాయి రోడ్డు నందు పెట్రోల్ బంకు సమీపంలో మట్టి రహదారులు చిత్తడిగా మారింది. దీనితో వాహనదారులు, పాదాచా రులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టి కి ప్రజలు తీసుకెళ్లగా వారు స్పందిస్తూ మట్టినితోలించి చదును చేయించారు. మరమత్తు పనులను ఎంపీడీవో రఘునాథ్ గుప్తా తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సమస్య పరిష్కరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, పి.ఆర్ ఏ ఈ గుప్త, కార్యదర్శి నరేష్ కుమార్, సచివాలయ సిబ్బంది విష్ణు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎం దరఖాస్తుల గడువు పొడిగింపు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మంగళగిరి వారి ఉత్తర్వులమేరకు ఎం పి హెచ్ డబ్ల్యు ఫిమేల్ ట్రెనింగ్ స్కూల్ అనంతపురం నందు ఏఎన్ఎం కోర్సులో ప్రవేశం కొరకు అప్లికేషన్లను సమర్పించుటకు గడువు తేదీని 31/ 10 /20 24 వరకు పొడిగించడం జరిగిందని అలాగే ఈ కోర్సులో చేరుటకు వయసుతో నిమిత్తం లేకుండా చేరవచ్చునని కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశమును వినియోగించుకోగలరని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఒక ప్రకటనలో కోరడమైనది.

# పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం..

## – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం మేజర్ న్యూస్ :** పరిశ్రమలు జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 51వ జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధి అవకాశాలు సృష్టించే తయారీ, సేవారంగ పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలని పరిశ్రమల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సాహించాలని ఆదేశించారు. జిల్లాలో 2020-23 , 2023-27 ఇండస్ట్రియల్ పాలసీల నందు 8 యూనిట్లకు గాను రూ.32.62 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగల్ విండో పోర్టల్ లో పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయములో ఆమోదించవలసిందిగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, భూగర్భ జల శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్టాండప్ ఇండియా పథకం





యొక్క ప్రగతిని మెరుగుపరచాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు మరియు జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజరు జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామిక పార్కుల స్థాపన ఎంతో అవసరము ఉందని తెలియచేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జిఎం.శ్రీధర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ మురళీమోహన్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ఈఈ ముని ప్రసాద్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, ఎల్డీఎం నర్సింగరావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, డిపిఓ కార్యాలయం ఏవో నాగరాజు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఫ్యాప్సీ ప్రతినిధి శేషాంజనేయులు, ఫ్యాప్సియా ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి వెంకటేష్, సిక్కి ప్రతినిధి రాజ్ కుమార్, డిఐఏ రెప్రజెంటేటివ్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

### సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా

# కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించండి

## – జిల్లా ఎస్పీ పి.జగదీష్ – పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా కుటుంబ సభ్యులు, పరిచయస్తులకు అవగాహన చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పాల్పడే సైబర్ నేరాలను అరికట్టడంలో అందరి పాత్ర ఎంతైనా ఉందన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు " సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర" అనే అంశంపై వ్యాసరచన నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంచి సమాజం నిర్మించడం లో విద్యార్థుల, యువత పాత్ర కీలకమైందన్నారు. క్రమశిక్షణతో చదవడమే కాకుండా సత్ప్రవర్తనతో తల్లిదండ్రుల ఆశయాలకు చేరువ కావాలన్నారు.




చెడును దూరం చేసుకుని మంచికి బాటలు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ , ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ , ఆనంద్, లక్ష్మీనారాయణ, ఆర్ ఎస్ ఐ లు మగ్బూల్, జాఫర్, రమేష్ నాయక్ మరియు నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నేకొత్తపల్లి,

# బీమా విధానంపై అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రబీ సీజన్‌లో వరి, వేరుశెనగ, టొమాటో పంటలకు సంబంధించి రబీ 2024 -25 సంవత్సరానికి రైతులే పంట బీమా చేయించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. వరికి డిసెంబర్ నెల ఆఖరి లోపు, వేరుశెనగ, టొమాటోకు డిసెంబరు 15 లోపు నమోదు చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖల, భీమాకు సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించి పంటల భీమా పథకం పై పలు సూచనలు చేశారు. రబీ నుంచి 2019 ముందు నాటి పంటల బీమా విధానమే అమలు లో ఉందని, ఇందులో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా, సవరించిన వాతావరణ ఆధారిత భీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పంటల వారీగా నిర్ణయించిన ప్రీమియాన్ని రైతులే చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. మీ సేవ కేంద్రం లేదా సచివాలయులకు వచ్చి రైతులు ప్రీమీయాన్ని చెల్లించవచ్చునన్నారు. సిసిఆర్సి కార్డుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వరి పంటకు డిసెంబర్ 31వ తేదీలోగా, జొన్న, శనగ ,మొక్కజొన్న, మిరప పంటలకు మాత్రం డిసెంబర్ 15వ తేదీ లోపు ప్రభుత్వం నిర్ణయించిన బీమా ప్రీమియం చెల్లించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వరికి ఎకరాకు రూ.630, వేరుశెనగ కు రూ.480, టొమాటో పంటకు ఎకరాకు రూ .1600 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు



పంట నష్టాల అంచనాల జాబితాలను రెండు రోజులలో రూపొందించి, సామాజిక తనిఖీ( సోషల్ ఆడిట్) కొరకు ఆయా రైతు సేవా కేంద్రాల్లో, సచివాలయాలలో వుంచి, తనకు సమర్పించాలని తద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ సిబ్బందికి ఆన్లైన్ విధానంలో రేపటినుండి శిక్షణ తరగతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై.వి. సుబ్బారావు, సిపిఓ విజయకుమార్, ఎల్డియం రమణ కుమార్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## – మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** శుక్రవారం అనంతపురం నగరపాలక కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి మెప్మా అర్బన్ మార్కెట్ ను మేయర్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలు ఏర్పాటు చేసినటువంటి వివిధ రకాల స్టాళ్లను పరిశీలించి డ్వాక్రా మహిళలను ప్రోత్సహించారు. గతంలోనే ఇలాంటి స్టాల్స్ ను ఎన్నోసార్లు ఏర్పాటు చేశారని ఇలా ఏర్పాటు చేయడం వల్ల వారు తయారు చేస్తున్నటువంటి వివిధ రకాల వస్తువులు, తిను బం డారాలు, ఇళ్లలో ఉపయోగించే పలు రకాల సామాగ్రి, చీరలు, పిండి వంటకాల గురించి చాలామందికి తెలియజేయడానికి అవకా శం ఏర్పడుతుంది. వ్యాపారం మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. డ్వాక్రా మహిళలకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా అన్ని రకాల రుణాలు అందజేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు. కార్పొరేటర్లు సైపుల్లా బేగ్,కమల్ భూషణ్, మెప్మా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



### రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్

# పోటీల్లో ధర్మవరం బాల బాలికలు ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ధర్మవరం బాల బాలికలు ఎంపిక కావడం జరిగిందని ధర్మాబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఈ నెల అక్టోబర్ 26 తేదీ నుండి 28వ తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లా మార్టూరు పట్టణంలో జరిగే 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (హెచ్జిఎఫ్) రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో లో పాల్గొనే అండర్ 17 విభాగంలో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ బాల బాలికల జట్ల నందు బాలికల విభాగంలో ధర్మవరం పట్టణానికి చెందిన జి.కిరణ్మయి, బి.నీఖ్యశ్రీ, ఎం.యశస్విని, ముగ్గురు బాలికలు, అలాగే బాలుర విభాగంలో ఆర్.లక్ష్మీ నరసింహ, ఎం. కార్తీక్ నాయక్ ఏకంగా ధర్మవరం పట్టణానికి చెందిన ఐదు మంది బాస్కెట్బాల్ క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. అక్టోబర్ 21వ తేదీన తేదీన అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్ నందు వీరు ప్రతిభా చూపి, ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపికయ్యారు అని తెలిపారు. వీరి ఎంపిక పట్ల అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిడి నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో స్థాయిలో వీరు రానించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారులు శుక్రవారం రోజున బయలుదేరి పశ్చిమ గోదావరి జిల్లా మార్టూరుకు చేరుకుంటారని తెలిపారు.

## రాష్ట్రస్థాయిలో గెలవాలి

**ధర్మవరం మేజర్ న్యూస్:** అండర్ 17 బాస్కెట్బాల్ జట్టుకు ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర పేర్కొన్నారు. అలాగే అండర్ 14 బాలుర బాస్కెట్బాల్ విభాగంలో జిల్లా స్థాయి నుండి ఎంపికై రాష్ట్రస్థాయిలో గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగే పోటీలలో పాల్గొనడానికి శశిధర్ ఎన్ని ఎన్నికయ్యారు,అలాగే నెట్ బాల్ అండర్ 17 బాలుర విభాగంలో సాయికుమార్ విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడానికి ఎన్నికయ్యారన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శైలజ విద్యార్థులను అభినందిస్తూ , నైపుణ్యాలతో రాష్ట్రస్థాయిలో గెలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హిందీ పండిట్ వేణుగోపాల్ ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ప్రసాద్ బాబు, శ్రీనివాసులు, నాగరాజు తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



# సమస్యల పరిష్కారం కోసం 28న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ధర్నా

-సీఐటీయూ



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐటియు నాయకులు జే వి రమణ పేర్కొన్నారు. శుక్రవారం సిఐటియు నాయకులు బొగ్గు నాగరాజు అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే.వీ రమణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28వ తారీఖున మున్సిపల్ కార్యాలయం నందు ఆందోళన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గత వైఎస్ఆర్ ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు 16 రోజులు సమ్మె నిర్వహించిన సందర్భంగా కార్మికులకు స్కిల్ ,సెమిస్కిల్డ్ ఆధారంగా వేతనాలు అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. కానీ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదని అదేవిధంగా హెల్త్ అలవెన్స్ వర్తింపచేయాలని, ఈఎస్ఐ ఆసుపత్రిని ధర్మవరంలో ఏర్పాటు చేయాలని ,ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని వివిధ రకాల సమస్యల పరిష్కారం పై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి ఆందోళన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జి అనిల్, మహేష్, పెద్దన్న ,దాసరి సురేష్, మరియు ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొనడం జరిగినది.

# వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**- జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి**

**డా. మంజువాణి**



**మడకశిర, మేజర్ న్యూస్:** ప్రమాదకరమైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మంజువాణి తెలిపారు. స్థానిక పట్టణంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పలు కాలనీలో తిరుగుతూ ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ, చికన్ గున్యా వ్యాధుల గురించి ఆమె వివరిస్తూ పై వ్యాధుల నివారణ పద్ధతుల గురించి ప్రజలకు ఆమె వివరించారు. అదేవిధంగా దోమల నియంత్రణ , దోమతెరలు వాడకం వంటి విషయాలపై ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి వారానికి ఒకసారి ఇంటిలో ఉన్న నీటి పాత్రలను శుభ్రం చేసిన తర్వాత నీరు పాత్రలకు పట్టాలని తద్వారా దోమల లార్వాలను అరికట్టి, దోమల పెరుగుదలను నియంత్రించవచ్చు అన్నారు. అదేవిధంగా పగిలిన సీసాలలో, చిప్పలలో, విరిగిపోయిన ప్లాస్టిక్ వస్తువులలో, ఓవర్హెడ్ ట్యాంకులలో నీరు నిలువ ఉండకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ మంజువాణి పట్టణ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మలేరియా సుబ్యూనిట్ ఆఫీసర్ షమీయుల్లా, ఏ ఎన్ ఎం ప్రతిభ, ఆశ లు, తదితరులు పాల్గొన్నారు.

### సభ్యత్వ నమోదు

# ప్రక్రియను విజయవంతం చేయండి

**- ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల.**



మడకశిర, మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో శనివారం నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు సభ్యత్వ నమోదు ప్రక్రియ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కావున నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా పార్టీ కుటుంబ సభ్యులు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

# కారు ఢీకొనడంతో కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** కొత్తచెరువు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఉపేంద్ర తన బావమరిది నాగేంద్రతో కలిసి టూ వీలర్‌పై అనంతపురం నుండి ధర్మవరం టౌన్ వెళు ్తుండగా ఘోర ప్రమాదం జరిగింది. ధర్మవరం టౌన్ సమీపంలోని గొల్లపల్లి బ్రిడ్జి దాటి పెట్రోల్ బంకు వద్ద చిగిచెర్ల వైపునుండి ధర్మవరం టౌన్ వైపు వేగంగా వస్తున్న ఒక కారు, వారి టూ వీలర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఉపేంద్ర తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. నాగేంద్ర స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అటుగా వెళ్తున్న స్థానికులు వెంటనే స్పందించి, ఉపేంద్రను మరియు నాగేంద్రను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే ఉపేంద్ర పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఎద్దుల బండ్ల పోటీల్లో ఎద్దు మృతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని వెలగ మేకుల పల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఎద్దుల బండ్ల పోటీల్లో ఎద్దు మృతి చెంది అపశృతి చోటు చేసుకుంది. వెలగమేకలపల్లి గ్రామంలోని గంగమ్మ ఆలయం వద్ద ఎద్దులు పరుగెత్తే క్రమంలో ఓ ఎద్దు కాలు మడబడి క్రింద పడడంతో ఎందుకు పట్టడి తెగిపోవడం ఒక ఎద్దుతో కింద పడిన ఎద్దు పై బండి వెళ్లడం ఆ ఎందుకు తీవ్రంగా గాయాలయి అక్కడికక్కడే కొద్దిసేపటికి మృతి చెందడంతో రైతులు దుర్బ్రాంతికి గురయ్యారు. అయితే తీవ్ర గాయాలతో మృతి చెందిందా లేక గుండెపోటుకు గురై కుప్పకూలిందా అని రైతు ఆవేదన వ్యక్తం పరిచారు. దీంతో కొద్ది సేపు పోటీలు నిలిచి పోయాయి. కొత్త చెరువుకు చెందిన నాగప్ప అనే రైతు తన ఎద్దు ను పోటీల్లో పాల్గొనడానికి రాగా ఎద్దు మృతి చెందింది. కాగా రూ.1లక్ష 90వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. గ్రామ ప్రజలు రైతులు జెసిబి సహాయంతో ఎద్దుకు అంత్యక్రియలు చేపట్టారు. బాధిత రైతుకు అక్కడికక్కడే పలువురి సాయంతో 70 వేల రూపాయలను అందజేస్తూ ఇంకా 20 వేల రూపాయలను అందజేస్తామని గుడిపల్లి రంగప్ప మేజర్ న్యూస్ కు తెలిపారు ఆ రైతును ఆదుకుంటామని గ్రామస్థులు అన్నారు. రైతులు, గ్రామ ప్రజలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు సహకరిస్తా

## ప్రెస్ క్లబ్ నిర్మాణానికి జనసేన లోకేష్ రూ.50116లు విరాళం



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి పంచాయతీ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి జనసేన మండల సీనియర్ నాయకుడు బిసలమానేంపల్లి లోకేష్ రూ.50వేల116లు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. నిర్మాణ సమయంలోను తమ వంతు సహాయ సహకారాలతో పాటు పార్టీ సహాయ సహకారాలు అందిస్తుందని లోకేష్ తెలిపారు. అనంతరం సీనియర్ పాత్రికేయ సభ్యులు లోకేష్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# 21వ అఖిలభారత పశుగణనను సకాలంలో పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్ :** 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం అనంతపురం జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 21 వ అఖిలభారత పశు గణనకు సంబంధించిన గోడపత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత దేశమంతా 21వ అఖిలభారత పశుగణన, ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు. జిల్లాలో 6.20 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు. పట్టణ ప్రాంతాలలో 3వేల ఇండ్లకు, గ్రామీణ ప్రాంతాలలో 2వేల ఇండ్లకు ఒక ఇనుమేరేటర్ను నియమించడం జరిగిందని, జిల్లాలోని 31 మండలాలలో 493 పల్లెలలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశు గణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు అతికించాలని తెలిపారు. ఈ పశుగణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతోపాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిసస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిడి రమేష్ రెడ్డి, ఏడీలు శ్రీలక్ష్మి రాధిక, వి.ఎల్. ఓ రంగారెడ్డి, పశు సంవర్ధకశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల మోసపూరిత హామీలతోనే

# ఆత్మహత్యల వైపు నిరుద్యోగుల చూపు




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత హామీలతోనే నిరుద్యోగులు ఉద్యోగాల రాక నిరాశతో ఆత్మహత్యల వైపు మొగ్గుచూపుతున్నారని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణయ్య విమర్శించారు. అనంతపురము నగరంలో యువ న్యాయవాది రుక్సానా ప్రభుత్వ ఉద్యోగం రాక నిరాశతో ఆత్మహత్య చేసుకోవడంతో విద్యార్థి సంఘాలు శుక్రవారం శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటి మెయిన్ గేటు వద్ద విద్యార్థి సంఘాలు నిరసన తెలిపారు. ఈ నిరసనలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యూని వర్సిటీలలో పీజీలు, పీహెచ్డీలు,ఉపాధి కోసం ఎల్.ఎల్.బి కోర్సులు పూర్తి చేసుకుని యూనివర్సిటీల నుంచి బయటకు వచ్చి జీవనం చేయడానికి ఉపాధి లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వాలకి నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. నిన్నటి రోజున జూనియర్ లాయర్గా పని చేస్తున్న" రుక్సానా " నేను నిరుద్యోగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకో వడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగం రాక కుటుంబ పరిస్థితులు అనుకూలించలేక ఇలాంటి యువత అందరూ ఆత్మహత్యకు బలవుతున్నారన్నారు. రుక్సానా మృతి పై జిల్లాకోర్టు సీనియర్ న్యాయవాదులు ఈ మృతి పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, జిల్లా ఎస్పీ న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభు త్వం రుక్సానా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్,యూనివర్సిటీ అధ్యక్షులు మోయునుద్దిన్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్ష కార్యద ర్శులు శివారెడ్డి,వంశీ,నాయకులు, సుబ్బరాయుడు, శాంతిరాజు, సాయి మహేష్,జగదీష్,మహేష్ బాబు,శ్రీనివాసులు, సంఘ శ్రీకాంత్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఉచిత గ్యాస్ పథకం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం దీపావళి పండుగ నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేపట్టిన ఉచిత గ్యాస్ పథకం అర్హులందరికీ అందివ్వడం జరుగుతుంది. వినియోగదారులు దీనిపై ఎటువంటి అపోహలకు గురి కావాల్సిన అవసరం లేదని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జ్ మనోహర్ తెలిపారు. ఈ–కేవైసీ నిమిత్తం వస్తున్న వినియోగదారుల నుండి సొమ్ము వసూలు చేస్తున్నారని, సౌకర్యాలు కల్పించ లేదని తమ దృష్టికి రావడంతో శుక్రవారం స్థానిక గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో చర్చించడం జరిగిందన్నారు. స్థానిక గ్యాస్ ఏజెన్సీ పరిధిలో సుమారు 14 వేల గ్యాస్ కనెక్షన్లు ఉండగా 80 శాతం వినియోగదారులు ఈ కేవైసీ నమోదు చేసుకున్నారు. మిగిలిన వాటిని సత్వరమే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఈ– కేవైసీ చేయించుకున్న వారు తిరిగి చేయించుకోవాల్సిన అవసరం లేదని, అలాగే ఈ కేవైసీ చేయించుకుని రెగ్యులర్గా గ్యాస్ కొనుగోలు చేస్తున్న వినియోగదారులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. గతంలో ఈ కేవైసీ చేయించుకున్న వారు మరలా చూపించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కేవైసీ నిమిత్తం సొమ్ము వసూలు చేస్తున్నారన్న విషయాన్ని ఏజెన్సీ దృష్టికి తేగా వినియోగదారులు సంవత్సరాల తరబడి గ్యాస్ పైప్ మార్చ కపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, అలాగే నియమ నిబంధనల మేరకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గ్యాస్ పైప్ మార్చాల్సిన ఉండగా సంవత్సరాలు గడుస్తున్నా వాటిని మార్చడం లేదని ద్వారా ఏదేని ప్రమాదం సంభవించిన బాధితులకు ప్రభుత్వ సహాయం, ఇన్సూరెన్స్ లభించే అవకాశం ఉండదని వాటికోసం నూతన గ్యాస్ పైప్ ఏర్పాటు కోసం సొమ్ము తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల నుండి అక్రమంగా ఈ కేవైసీ నిమిత్తం వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి తెచ్చిన ఏజెన్సీ నిర్వా హకులపై ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కేవైసీ కోసం వచ్చే వినియోగదారులకు సౌకర్యాలు కల్పిం చాలని అలాగే వినియోగదారుల్లో నెలకొన్న అపోహలు తొలగించడానికి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు చర్యలు చేపట్టాలని సూచించడం జరిగిందన్నారు. వినియోగదారుల సైతం ఎటువంటి అపోహలకు గురి కావాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య శేఖరరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బీఎస్పీ నాయకుడు లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతి



హిందూపురం మేజర్ న్యూస్: బహుజన సమాజ్ పార్టీ హిందూ పురం నియోజకవర్గం కోశాధికారి, సీనియర్ నాయకులు ఎమ్మెల్ నారాయణ (అలియాస్ ఎమ్మెల్యే) మూడు రోజు లుగా అనారోగ్యం తో బాధపడుతున్న ఆయన బెంగళూరు విక్టోరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మరణించారని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ నారాయణ బహుజన్ సమాజ్ పార్టీ తో దాదాపు 30 సంవత్సరాలు అనుబంధం ఉందని, బహుజన సమాజ్ పార్టీ తరఫున పేదల కోసం పోరాడి తన జీవితకాలమంతా ప్రజల కోసం నిరంతరం పోరాడినటువంటి నాయకుడు మన లక్ష్మీనారాయణ అని పేర్కొంటూ, ఆయన భౌతిక కాయం వద్ద పుష్ప గుచ్చు లు వుంచి ఆయనకు ఘన నివాళులు తో శ్రద్ధాంజలి ఘటించచి ఆయన కుటుంబ సభ్యులకు బివిస్పీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియ చేయడమైనది. అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ ఆఫీస్ వద్ద ఆయన చిత్రపటం కు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడమైనది ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి హరికుమార్,నియోజకవర్గ ఇన్చార్జి చౌళూరు రామాంజనేయులు, నియోజకవర్గం అధ్యక్షులు నాజీమ్ భాష, సీనియర్ నాయకులు దాసరి ఈశ్వరయ్య, రిటైర్డ్ ఎమ్ ఇఓ పెన్నయ్య,నాయకులు ఇందివర్, మౌలాలి గంగాధరప్ప చిరంజీవి తిరుమలేష్ నరసింహులు శ్రీనివాసులు, భాష ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, హనుమంతు, గంగాధర్ కొండప్ప, బాబు, హుస్సేన్, నారాయణప్ప, అంజినప్ప, రామాంజనేయులు పాల్గొనడం జరిగింది.

# పారామెడికల్ కోర్సులకు "మూడవ ఫేజ్" అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సెక్రటరీ వారి ఉత్తర్వులు మేరకు డిప్లొమా ఇన్ పారామెడికల్ కోర్సులలో చేరటానికి మూడవ ఫేజ్ అడ్మిషన్లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డా కె యస్ ఏ ఆర్ గఫూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సు అనంతపురము వారు తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు దరఖాస్తులు ఈ నెల 26-10-2024 నుండి 03-11-2024 తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవలెను. అభ్యర్థులు దరఖాస్తులు 03.11.2024. లోపు చేరవచ్చును

# ఆల్ మేవా రాష్ట్ర వార్షిక మహాసభకు తరలిరండి!!

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక మహాసభను జయప్రదం చేసేందుకు ఉమ్మడి జిల్లాలోని మైనార్టీ ఉద్యోగులు వందలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈనెల 27న ఆదివారం నంద్యాలలోని నేషనల్ పీజీ కళాశాల నూనెపల్లి వేదికగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి మైనార్టీ ఉద్యోగులైన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు ఈ సభకు హాజరవుతున్నారు. 2008 ఉమ్మడి రాష్ట్రంలో ఆవిర్భవించి మైనార్టీ సమాజం అభ్యున్నతికి మరియు మైనార్టీ ఉద్యోగుల సమస్యల ను పరిష్కరించే దిశగా వారి సంక్షేమం కోసం ఆల్ మేవా కృషి చేస్తున్నది. నంద్యాల లో కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు జనాబ్ ఎన్ఎండి ఫారుక్, గౌరవ అతిథులుగా డాక్టర్ బైరెడ్డి శబరి, పార్లమెంట్ సభ్యులు నంద్యాల, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ నంద్యాల షేక్ మహబూబున్నిసా సాహిబా, నంద్యాల జిల్లా గౌరవ కలెక్టర్ రాజకుమారి జ్ఞానియా ఐఏఎస్, కర్నూల్ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఐఏఎస్,ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవ ప్రముఖులు తదితరులు పాల్గొంటున్నారు. మైనార్టీ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు సోమలాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ) క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు సోమలాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు పలువురు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉపాధ్యాయుల మిత్ర బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. సోమలాపురం ఉన్నత పాఠశాల నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థి హెచ్.ప్రవీణ్ నెట్ బాల్ అండర్ -17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి పోటీలు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో నవంబర్ 8 నుంచి పదో తేదీ వరకు జరిగే పోటీల్లో ప్రవీణ్ పాల్గొంటాడని హెచ్ఎం శ్రీదేవి, పీడీ రామాంజనేయులు తెలిపారు. నేపథ్యంలో అండర్ 14 విభాగంలో బాలికల నుండి రషీదా, పూజ, బాలుర విభాగం నుండి కృష్ణ, అంజి,అజయ్, కార్తీక్ వీరందరూ విశాఖపట్నం జిల్లా గాజువాక మండలం కనితి పాఠశాలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు కే. రామాంజనేయులు, బి, అశోక్ తెలియజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీదేవి, స్థానిక టిడిపి ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుబ శంకర్, విద్యా కమిటీ చైర్మన్ గంగాధర, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బీమాలింగ, ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులను కే. రామాంజనేయులు, పిఈ టీ అశోక్ ను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.





# పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన ఉండాలి..

- జిల్లా ఎస్పీ పి.జగదీష్ - జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ
- పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాల ప్రదర్శన.. వీటిపై విద్యార్థులకు అవగాహన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని షాదీఖానాలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ప్రదర్శనలో ఉంచారు. సుశిక్షుతులైన సిబ్బందిచే సందర్శనకు విచ్చేసిన ప్రజలకు ఆయుధాల గురించి అవగాహన చేశారు. సందర్భంలో ఎలాంటి ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి పని తీరు గురించి ఈసందర్భంగా విద్యార్థులకు జిల్లా ఎస్పీ అవగాహన కల్పించారు.

### ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు....

22 రైఫిల్ , .410 మస్కెట్ , .303 రైఫిల్ , 762 ఎం.ఎం , ఏ.కే 47, 5.56 ఎం.ఎం (ఇన్సాస్ ), 9 ఎం.ఎం. కార్బైన్ , .38 రివాల్వర్ , 9 ఎం.ఎం ఫిస్టోల్ , 9 ఎం.ఎం గ్లాక్ , వి.ఎల్ ఫిస్టోల్ , ప్రొజెక్టర్ ఫైరోటెక్ , 12 బోర్ పంప్ యాక్షన్ గన్ , ఎల్ .ఎం.జి, 51 ఎం.ఎం మోటారు, హెచ్ .ఇ 36 గ్రనేడ్ , యాంటీ రైట్ గన్స్ , గ్యాస్ గన్ , రోబోటెక్ ( బాడీ ప్రొటెక్టర్ ) , సేవాదళ్ డ్రస్ , ఫైబర్ లాఠీ, బాడీ ప్రొటెక్టర్ , స్టోన్ గార్డు, హెల్మెట్ , కేన్ లాఠీ, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ హెవీ, మీడియం, లైట్ ... డే , నైట్ విజన్ బైనాక్యూలర్లు, జి.పి.ఎస్ , మెగాఫోన్ , లెటర్ బాంబు డిటెక్టర్ , డి.ఎస్ .ఎం.డి, %ఎవీణ, చీూజీణ%, నార్కో డిటెక్షన్ కిట్ , పాలిరే యు.వి.లైట్ , క్లూస్ టీం, డస్ట్ ఫుట్ ప్రింట్ లిఫ్టర్ , బాడీవోన్ కెమేరాలు, ఫిన్స్ ( ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్ వర్కింగ్ సిస్టం) , డ్రోన్ కెమేరాలు, డి.ఎఫ్ .ఐ.డి, బాంబు రింగ్, వాటర్ కేనన్ , వజ్ర వాహనాలు , డాగ్ బృందాలను ప్రదర్శనలో ఉంచారు.

ఈకార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ , ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ , ఆనంద్, పలువురు ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది నగరంలోని పలు విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షమాపణతో సరిపెట్టి సమస్య పరిష్కరించారు!!

**నల్లమాడ, మేజర్ న్యూస్:** నల్లమాడ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశా లలో సిబ్బందిపై తిట్లు దండకం అన్న వార్త కథనం నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితం కావడం జరిగింది. దీంతో అధికారుల ఆదేశాల మేరకు పాఠ శాలలో పనిచేసే ఇన్చా ర్జ్ ప్రధాన ఉపాధ్యా యురాలు లీలారాణి సిబ్బంది ఇరువురిని సమైక్యపరిచి ఉపా ధ్యాయరాలని తో వారికి క్షమాపణ కోరి సమస్య పరిష్కరిం చుకున్నట్లు వినిపి స్తోంది. అయితే ఇంచార్జ్ ప్రధానోపా ధ్యాయులుగా ఉన్న లీలారాణిని ఆ పదవి నుంచి తప్పించి మరో ఉపాధ్యాయుడికి బాధ్యతలు అప్ప గించినట్లు ప్రధానోపా ధ్యాయుడు భాస్కర్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పున రావృతం కాకుండా చూసుకుంటానని “మేజర్ న్యూస్” కు తెలిపారు. అకారణం గా అసభ్య పద జాలంతో దూషిం చిన ఉపాధ్యాయురాలపై చర్యలు తీసుకోవాలని సిబ్బంది బంధువులు ప్రధానోపాధ్యాయునికి డిమాండ్ చేయడంతో ఇంకొకసారి ఇలాంటి సంఘటన జరగ కుండా పూర్తి బాధ్యత తీసుకుంటానని తెల పడంతో



వారు సమ్మ తించి వెళ్లి పోయినట్లు సమాచారం. ఈ సమ స్యపై మాదిగ ఉద్యోగ సమైక్య జిల్లా అధ్య క్షులు నాగేంద్ర నాథ్ పాఠశాల సందర్శించి పాఠశాలలో జరిగిన సంఘటనపై ప్రధానోపాధ్యాయుడితో చర్చించి సమస్యను సానుకూలంగా పరిష్కరించినట్లు తెలిపారు.

# విధి నిర్వహణలో వైద్యులు సమైక్యంగా పనిచేయాలి : డిఎంహెచ్వో

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని వైద్యులు విధి నిర్వహణ విషయంలో అందరూ సమైక్యంగా ఉంటూ సమస్యలపై చర్చిస్తూ పరిష్కరించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ మంజువా నీ పేర్కొన్నారు. జిల్లా వైద్య కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులంతా విధినిర్వహణలో ప్రజలకు అందించాల్సిన సేవలలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ప్రజలను వారి సమస్యలను నివృత్తి చేసి, వైద్య సేవలు అందించి వారితో మెప్పు పొందాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే వైద్యులు నిర్వహించాల్సిన విధి నిర్వహణ



గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సిల్వియా సాలోమన్, డైరెక్టర్ ఇమునైజేషన్ ఆఫీసర్ నాగేంద్ర నాయక్ డి పి ఎం ఓ డాక్టర్ కుల్లాయప్ప నాయక్, డాక్టర్ తిప్పయ్య డాక్టర్, శ్రీదేవి, నివేదిత తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఉచిత పంటలబీమా అమలు చేయాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పంటలబీమా కొత్త విధానం ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అవకాశం కల్పించడం ద్వారా వాటికి లాభందాయకంగాను, రైతులకు నష్టదాయకంగాను ఉందని, ఈ విధానంను రద్దుచేసి సమగ్ర ఉచిత పంటలబీమా విధానాన్ని అమలుచేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల భాగస్వామ్యం పేరుతో రైతులే బీమా ప్రీమియం రైతులు చెల్లించాలని ప్రకటించడం తో దిక్కుతోచని పరిస్థితిలో అన్నదాతలు ఉన్నారని, బ్యాంకులు గాని ప్రభుత్వం కానీ బీమా ప్రీమియం చెల్లించకుండా రైతుల మీదే భారం వేస్తే తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. రైతులకు లాభదాయకమైన సమగ్ర ఉచిత పంటల బీమా విధానాన్ని అమలుచేయాలని, రైతాంగానికి 2023 ఖరీఫ్,రబీ ఇన్సూరెన్స్ ప్రకటించి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పాఠ్యాంశాలలో అంబేద్కర్ జీవిత చరిత్ర చేర్చాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను యూజీ నుండి పీజీ వరకు పాఠ్యాంశంగా చేర్చాలనీ ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా. రామచంద్ర ప్రభుత్వాలను కోరారు. శుక్రవారం ఆయన నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి, జయంతి కార్యక్రమాలు 2024 డిసెంబర్ 9 న 69 వర్ధంతి, 2025 ఏప్రిల్ 14 న 133 జయంతి ని పురస్కరించుకొని పాఠ్యాంశాలలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పాఠ్యాంశాముగా చేర్చి భావి భారత పౌరులకు ఆయన భావాలను తెలియజేయాలని ప్రభుత్వాలలో ఆయన కోరారు. అంబేద్కర్ స్మృతి వనాలు , అంబేద్కర్ అధ్యయన కేంద్రాలు ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆర్ఈఎఫ్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ వలగొండ రామకృష్ణ ,జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేశు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటనారాయణ పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణుల తరుపున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజతలు..



శింగనమల,మేజర్ న్యూస్ : నాయిబ్రాహ్మణ కుటుంబాల తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక కృతజతలు తెలియజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి యం.ఆదినారాయణ తెలియజేశారు.ఈసందర్భంగా ఆదినారా యణ మాట్లాడుతూ దేవాలయ కమిటీలలో నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూటమి ప్రభుత్వానికి రుణపడి వుంటామని తెలియజేశారు. రాష్ట్రంలో అన్ని ఆలయ కమిటీల పాలకవర్గంలో 15 మంది సభ్యుల నుంచి 17 మందిగా సభ్యులుగా పెంచుతూ జీవోను సవరణ చేయడం సంతోషకరమని తెలిపారు. బీసీ.ఏ తెగకు చెందిన నాయి బ్రాహ్మణులకు దేవాలయ పాలక వర్గం కమిటీల్లో సభ్యునిగా ఒకరికి అవకాశం కలిగించడం ద్వారా కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్ద పీట వేసినట్లయిందని అన్నారు. ఇప్పుడు పెంచిన ఇద్దరు సభ్యులలో ఒకటి బ్రాహ్మణులకు మరొకటి నాయి బ్రాహ్మణులకు అవకాశం తప్పక దక్కుతుందని తెలిపారు. మిగిలిన సభ్యులలో గతంలో మాదిరిగానే రిజర్వేషన్ అమలు జరుగుతుందని, బీసీలకు ఎటువంటి అన్యాయం జరగకుండా తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం అన్నారు.రాష్ట్రంలో గల నాయీ బ్రాహ్మణులందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తామని తెలియజేశారు.

# ఆపార్ ఐడిని విద్యార్థులు తప్పక రిజిస్టర్ చేయాలి..

## జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆపార్ ఐడిని( అపార్ ఐడి)విద్యార్థులు తప్పక రిజిస్టర్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో చదువుతున్న విద్యార్థులు 1 వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు చదివే విద్యార్థులందరికీ తప్పకుండా( అపర్ ఐడి ) రిజిస్ట్రేషన్ చేయించాలి. మొదటి దశ విద్యార్థి యొక్క వివరములు అడ్మినిస్ట్రేషన్ నందు,రిజిస్టర్ నందు ఆధార్ నెంబర్ ఒకే విధంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఆధార్ కార్డు నందు తప్పుగా ఉన్న ఎడల గ్రామ సచివాలయం నందు ఆ వివరములు ఆధార్ కార్డు నందు సరిచూసుకోవాలని తెలియజేశారు. తల్లిదండ్రుల దగ్గర నుంచి సమ్మతి పత్రములు తీసుకొని విద్యార్థి వివరములను యు డి ఐ సెట్ పోర్టల్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ఈ ప్రక్రియ నవంబర్ 30 తేదీ లోపల పూర్తిచేయాలని పై ప్రకటనలో తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : యల్లనూరు మండల కేంద్రం లోని అచ్చుకట్ల వీధిలో నివాసముంటున్న మాజీ ఉప సర్పంచ్ గౌస్ బీ(80) అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అనంతపురం వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివా రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులతో కలసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు భరోసాని కల్పించారు.

# నగరంలో గుంతల రోడ్లు, చెత్తాచెదారం కనిపించకూడదు

**- త్వరలో అనంతలో బీసీ భవన్, కాపు భవన్ - స్థలం సేకరించాలని అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం**
**- ఆర్అండ్‌బి అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో సమావేశం - వంక ఆక్రమణదారులు నోటీసులు ఇవ్వండి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం నగరంలో త్వరలో బీసీ భవన్, కాపు భవన్ నిర్మించబో తున్నామని.. ఇందుకోసం స్థల సేకరణ చేయాలని మున్సిపల్ అధికారులను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. ఆర్.అండ్.బి అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంలో ఉన్న పరిస్థితుల గురించి ఆయన చర్చించారు. నగరంలో కొన్ని చోట్ల గుంతలు పడ్డ రోడ్లు కనిపిస్తున్నాయని.. వాటిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రధాన రహదారులతో పాటు స్లమ్స్ లో అయినా సరే రోడ్లపై చెత్తా చెదారం కనిపించకూడదన్నారు. మరోవైపు వంకల పరిధిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్న వారికి నోటీసులు ఇవ్వాలన్నారు. ఇలాంటి నిర్మాణాల వలనే చిన్న పాటి వర్షం వచ్చినా.. కాల్వల్లో నీరు ప్రవహించక.. కాలనీల్లోకి నీరు వస్తోందన్నారు. అందుకే ముందు ఆక్రమణలు తొలగించాలన్నారు. మున్సిపల్ ఓపెన్ సైట్స్ అక్రమణలకు గురి కాకుండా ఫెన్సింగ్ వేసి.. ఇది మున్సిపల్ స్థలం అన్న బోర్డులు కూడా పెట్టాలన్నారు. మరోవైపు రోడ్లపై ఆవులు, ఇతర పశువులు ఎక్కడబడితే అక్కడ కనిపిస్తున్నాయని.. దీనిపై ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. పశువుల యజమానులకు స్పష్టంగా హెచ్చరికలు జారీ చేయాలని.. అప్పటికీ వినకపోతే వాటిని గోశాలకు తరలించాలన్నారు. విధి నిర్వహణలో మీకు ఏ సమస్య ఉన్నా.. నా దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతపురం నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దడంలో మీ పాత్ర చాలా ముఖ్యమని.. అందరి సహకారంతో నగరాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉంచాలనేది నా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మీరంతా బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి పోలీసు వ్యవస్థపై కనీస అవగాహన ఉండాలి

**- సిఐ రాజగోపాల్ నాయుడు**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్న నేటి తరుణంలో సెల్ ఫోన్ వాడకాన్ని దుర్వినియోగం చేస్తూ విద్యార్థి యువత పెడదారిని పట్టకూడదని పట్టణ సీఐ కె రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక వన్ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విద్యార్థుల అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. బాధితులు సమస్య పరిష్కారం కోసమై పోలీస్ స్టేషన్ కి వచ్చినప్పుడు రిసెప్షన్ సెంటర్ నుండి కేసుని ఎఫ్ఐఆర్ చేసే వరకు పోలీసులు చట్టపరంగా అనుసరించే విధానాలు, న్యాయస్థానాల ఆదేశానుసారం చేయాల్సిన విధులు, కొన్ని ఘటనల్లో పోలీసులు ఎదుర్కొనే సవాళ్లలో భాగంగా లైఫ్ జాకెట్‌ని వాడే విధానం, స్టోన్ గార్డ్, పోలీస్ బైక్, షీ టీమ్స్ తదితర అంశాలపై వివరించారు. పోలీస్ స్టేషన్ అంటే 24 గంటలు ప్రజల కోసం తెరచి ఉంచబడే ఒక దేవాలయం అని, సత్వర న్యాయం కోసం ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఐ లు శ్రీధర్, జయరామప్ప, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్. రంగనాయకులు, అధ్యాపకురాలు ఆశ, స్థానిక ఎన్.ఎస్. పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన దాదాపు 141 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు. పోలీస్ వ్యవస్థ పనితీరుని చక్కగా విశ్లేషణాత్మకంగా అర్థమయ్యే రీతిలో వివరించిన సి.ఐ కి విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ఖురాన్ కంఠస్థం విద్యార్థులకు పురస్కారాలు అందజేత



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో ని దారుల్ ఉలూమ్ గౌసియా అరబిక్ పాఠశాల ముక్కడి పేటలో అరబిక్ దివ్య గ్రంథం ఖురాన్ కంఠస్థం చేసిన 5 మంది విద్యార్థులకు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో దారుల్ ఉలూమ్ గౌసియా అరబిక్ పాఠశాల అధ్యక్షుడు రహంతుల్లా సేఠ్ అధ్యక్షతన ఉత్తమ హాఫీజ్ ఖురాన్ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మౌలానా షాబుద్దీన్, అహలే హదీస్ జమాత్ అధ్యక్షుడు మౌలానా ఉస్మాన్ ఘనీ, అహలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు దౌలా సాహెబ్, మౌలానా ఇర్ఫాన్, మౌలానా సాజిద్, మౌలానా తన్వీర్, మౌలానా వసీఉల్లా, మౌలానా అన్సారీ ముస్లిం ఉలేమాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ ఖురాన్ దివ్య గ్రంథం పారాయణం కంఠస్థం చేసిన విద్యార్థి ఎలాంటి పుస్తకం అయినా సులువుగా కంఠస్థం చేయగలడని దివ్యగ్రంథం ఖురాన్ మానవాళి ని శాంతి సౌభ్రాతృత్వాల వైపు మత సామరస్యం సోదర భావం వైపు ఆచరణకు ఆహ్వానిస్తోందని ప్రపంచ మానవులందరు ఒకే తల్లి తండ్రి పిల్లలు సృష్టిలోని జీవరాశి సృష్టికర్త కుటుంబము అని ఉద్బోధిస్తోందని శాంతి సుస్థిరత దేశభక్తి వైపు ఆహ్వానిస్తోందని ఉమర్ ఫారూఖ్ ఖాన్ అన్నారు.
విద్యార్థులకు దుశ్శాలువా, తలపాగా మరియు ఉత్తమ హాఫీజ్ ఖురాన్ పురస్కారాలతో మాజీ ఎమ్మెల్యే హాజీ అబ్దుల్ ఘనీ ఆడిటర్ జబీ ఉల్లా, జామియా మసీదు కమిటీ సిరాజ్, హాజీ సుబహాన్ ఉబెదుల్లా హుసేన్, న్యాయవాది రిజ్వాన్ ఖాన్, డీసీటీఓ ఇంతియాజ్ అహ్మద్, టిప్పుసుల్తాన్, మానవతా రక్త దానసంఘం అధ్యక్షుడు షేఖ్ షబ్బీర్, ఇమ్రాన్ అలీఖాన్, ఇదరీస్, ముస్తఫా ఖాన్, పుర ప్రముఖులు ఉలేమాలు, ముస్లిం సంఘాలు, ముస్లిం యువజన సంఘాలు తదితరులు విద్యార్థులను సత్కరించారు. ఆడిటర్ జబీ నగదు బహుమతితో సత్కరించారు.



# ఎస్‌వైటిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

## 108 మందిని ఎంపిక చేసిన కంపెనీ ప్రతినిధులు

మడకశిర, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు, జిల్లా ఎంప్లాయిమెంట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ వై టి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా మేఘా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 8 కంపెనీ ప్రతినిధులు హాజరు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి 223 మంది నిరుద్యోగులు హాజరు అయ్యారని, అందులో 108 మంది అభ్యర్థులు వివిధ కంపనీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎంపికైన పత్రాలను కంపెనీ ప్రతినిధులు వారికి అందజేశారు. . ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ, చంద్రశేఖర్, నైపుణ్య అభివృద్ధి ప్లేస్మెంట్ అధికారి తేజ కుమార్ రెడ్డి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సాయి గణేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హేమలత, వైస్ ప్రిన్సిపల్ నాగరాజ్, ఆంజనేయులు,లక్ష్మి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్. హేమ లత , వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు , కళాశాల సిబ్బంది, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక ఇంద్ర పార్క్ లో ఉన్న పద్మశ్రీ ఘంటశాల కళామందిర్ నందు అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం కళాకారులు ఘనంగా నిర్వహించారు. అక్టోబరు 25న అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం కళాకారులను మరియు వారు చేసిన అన్ని సహకారాలను అత్యంత ప్రసిద్ధ కళాకారులలో ఒకరైన పాబ్లో పికాసో అక్టోబర్ 25, 1881 న జన్మించాడనీ కొనియాడారు. కళాకారులు తమ పనిని రూపొందించడానికి చాలా కష్టపడతారు. అవి మన చుట్టూ ఉన్న ప్రపంచానికి అందాన్ని ఇస్తాయనీ చాలా మంది కళాకారులు అనేక విభిన్న మాధ్యమాలతో పని చేస్తారని కళాకారుడు అనే పదం చిత్రకారులు, ఫోటోగ్రాఫర్లు, శిల్పులు, సంగీతకారులు, నృత్యకారులు, రచయితలు, నటులు, డిజిటల్ కళాకారులు మరిన్నింటిని కలిగి ఉంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ ఘంటసాల కళామందిర్ కళాకారులు పాల్గొన్నారు.

# అఖిలభారత పశు గణన గోడ పత్రాలు విడుదల

లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ ఈ జయప్ప మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ నెల 21వ పశు గణన గోడపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 25 నుండి ఫిబ్రవరి 28.2.2025 వరకు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే లేపాక్షి మండలంలోని ఏరియా వెటర్నరీ హాస్పిటల్ లో గోడపత్రాలు స్టిక్కర్లను ఏడి మోహన్ రావు డాక్టర్ హేమలత సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ప్రక్రియ పశుసంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిస్తుందని డాక్టర్ మోహన్ రావు తెలియచేశారు. భాగంగా అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, వివిధ రకాల కోళ్ల జాతులతో సహా 16రకాల పెంపుడు జంతువులపై జాతుల వారిగా సమాచారాన్ని సేకరిస్తారని, అంతేగాకుండా పశుగణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపులకు స్టిక్కర్ అతికించాలని సిబ్బందిని ఆదేశించారు. కావున లేపాక్షి మండలంలోని రైతు సహోదరులు అందరు పశు గణన ప్రక్రియ సవ్యంగా జరిగే విధంగా సహకరించాలని లేపాక్షి మండల పశుసంవర్తక సహాయ సంచాలకులు డాక్టర్ మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుగణన సర్వేపై గోడ పత్రికలు విడుదల

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం డివిజన్ పశు సంవర్ధకశాఖ పరిధి లోని 11 మండలాలలో 1,85,000 నివాస గృహాలలో అక్టోబర్ 25 నుండి వచ్చే యేడాది ఫిబ్రవరి 28 తేదీ వరకు 21వ అఖిల భారత పశుగణన సర్వేను నిర్వహించనున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ డా పి పెంచలయ్య తెలిపారు. ఎన్యూమరేటర్లు ప్రతి నివాస గృహాన్ని సందర్శించి వారికి ఉన్న గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, గాడిదలు, కంచర గాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు, కుందేళ్ళు మొదలైన జంతువులు, కోళ్ళు, బాతులు, టర్కీ కోళ్ళు, ఇతర కోడి జాతి పక్షులు వివరాలను పశు గణనలో సేకరిస్తారు. ఈ సందర్భంగా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో ఆయన వ్యక్తిగత సహాయకులు బాలాజి, మరియు హిందూపురం మున్సిపల్ కమీషనర్ సంఘం శ్రీనివాసులు, డాక్టరు పెంచలయ్య శుక్రవారం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుగణన సేకరణకు మీ ఇంటివద్దకు వచ్చే ఎన్యూమరేటర్లుకు తగిన సమాచారం తెలియచేసి వారికి సహకరించాలని , ఈ గణాంకాల ఆధారంగా పశు సంవర్ధక శాఖ ద్వారా పథకాల రూపకల్పన, మందుల బడ్జెట్, ఇతర సంక్షేమ పథకాలు అందించడానికి ఈ పశుగణన దోహదపడుతుందని



తెలియచేస్తూ పశుగణన పోస్టర్ లను విడుదల చేసి ఎన్యూమరేటర్లుకు పశుగణన కిట్లు అందచేశారు. డివిజన్ పరిదిలో 110 ఎన్యూమరేటర్లు, 18 సూపర్ వైజర్లకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని ప్రతీయొక్క ఎన్యూమరేటర్ విషయసేకరణకు మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు పశువులు ఉన్నా లేకున్నా సమాచారాన్ని తెలియచేసి వారికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం యం.పి.డి.ఓ సరస్వతి, బహు విధ పశువైద్యశాల హిందూపురం డిప్యూటీ డైరెక్టర్ డా. గిరిజ,అసిస్టెంట్ డైరెక్టర్ డా. తిప్పేస్వామి,డా, రాధికా, డిఈ రమేశ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వినికిడి సమస్య పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి లింగన్న ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక త్వరిత చికిత్స కేంద్రం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు దయాల్ శ్రవణ ఫౌండేషన్ , జాతీయ వినికిడి లోప నిర్మూలన నియంత్రణ కార్యక్రమం - నేషనల్ హెల్త్ మిషన్ సంయుక్తంగా వినికిడి లోప సమస్య గల పిల్లలకు ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపునకు జిల్లాలోని పలు గ్రామాల నుండి వినికిడి సమస్యలతో వచ్చిన 0-19 యేళ్ళ పిల్లలకు మరియు పెద్దలకు మెడికల్ క్యాంపునందు 85 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా స్పెషలిస్ట్ డాక్టర్లచే స్క్రీనింగ్ పరీక్షల అనంతరం, వినికిడి పరికరాలు అవసరమని నిర్ధారించారు. అందులో పిల్లలు 77, పెద్దలు 8 మంది ఉన్నారు. ఈ క్యాంపునకు విచ్చేసిన పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు వినికిడి సమస్యలపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. వినికిడి యంత్రాలు అవసరమైన వారందరికీ త్వరలోనే అందజేస్తామని దీన్ దయాల్ సొసైటీ స్టేట్



చైర్మన్ ఆర్ రామాంజనేయులు, కోఆర్డినేటర్ పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా డేవిడ్ రాజు సిఎస్ ఆర్ఎంవో డా నివేదిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్‌బిఎస్ కె, డా రాజేష్, ఈ ఎన్ టి, డా కీర్తి, చిన్న పిల్లల వైద్యులు, డా అపర్ణ, దంత వైద్యులు, ఆడియాలజిస్ట్ గీత, మేనేజర్ డి రజిత, డిఈఐసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశుగణనను ప్రారంభించిన ఎమ్మెల్యే

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** అఖిలభారత పశుగణన లో భాగంగా తాడిపత్రి మండలానికి సంబంధించి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జేసి అష్మిత్ రెడ్డి చేతుల మీదుగా పశుగణన ప్రారంభించారు. అర్బన్ ఏరియాలో ఉన్న నలుగురు ఎన్యుమరేటర్స్ కి ప్రభుత్వం తరఫునుండి వచ్చిన లాజిస్టిక్స్ ను సరఫరా చేశారు.ఇందులో ప్రతి హౌస్ హోల్డ్ కు అంటే ప్రతి ఇంటికి కూడా ఎన్యుమరేటర్స్ వెళ్లి ఆ హౌస్ హోల్డ్ లో ఉన్నటువంటి పశువులు అంటే ఒక పాడి పశువులే కాకుండా కోళ్లు, పావురాలు,కుక్కలు అన్ని రకాల పశువులను గణన చేసి ఇవన్నీ కూడా ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుంది. శుక్రవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం ఫిబ్రవరి 28వ తేదీ వరకు కొనసాగనుంది. ఇది దేశం, రాష్ట్రమంతా జరుగుతున్నటువంటి కార్యక్రమం.ఇందులో తాడిపత్రి నుంచి 12 మంది, పెద్దపప్పూరు మండలంలో 5 గురు ఎన్యుమరేటర్స్ , యాడికి మండలంలో 5 గురు ఎన్యుమరేటర్స్ ను ఎంపిక చేశారు. ఈ ఎన్యుమరేటర్స్ వారికి కేటాయించిన ప్రతి ఇంటిని సందర్శించి అందులో ఉన్నటువంటి పశు సంపదన లెక్కించినప్పుడు ఆ సమయంలో చేసిన పనికి గుర్తుగా ఆ ఇంటికి అతికించడానికి స్టిక్కర్స్ కూడా సరఫరా చేయడం జరిగింది. ప్రతి ఇంటికి తన ఎన్యుమరేటర్స్ చేసిన తర్వాత ఆన్లైన్లో అక్కడే డేటా కలెక్ట్ చేయాలి అది చేసిన తర్వాత దీన్ని అతికించాలి. ఈ విధంగా వెరిఫికేషన్ జరుగుతుంది. దీనిపైన సూపర్వైజర్స్ ని అపాయింట్ చేయడం జరిగింది సూపర్వైజర్స్ ఇన్వరేషన్ చేస్తున్నటువంటి ఎన్యుమరేటర్స్ యొక్క వర్కు సూపర్వైజర్ చేస్తూ వస్తారు ఇది కంటిన్యూగా నాలుగు నెలల పాటు కంటిన్యూగా జరిగే ప్రోగ్రాం ఇవి వీటిని బేస్ చేసుకొని కేంద్ర ప్రభుత్వం రాబోయే ఐదు సంవత్సరాల్లో



పశుసంవర్ధక శాఖకు ఇవ్వవలసిన బడ్జెట్ కానీ మిగతా పనులు కానీ వ్యాక్సిన్ కు సంబంధించింది కానీ ఏదైనా సరే ఈ పశువుల పైన ఆధారపడే జరుగుతుంది కాబట్టి ఇది చాలా ఇంపార్టెంట్ అయినటువంటి కార్యక్రమంగా భావించి ఈ పశువుల యొక్క యజమానులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎన్యుమరేటర్స్ అయినటువంటి మహమ్మద్ వలి,జ్యోష్ణ,అనిత,మమత పాల్గొనడం జరిగింది. దీంతో పాటుగా తాడిపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్ భాష,తాడిపత్రి మండలంలో ఉన్నటువంటి రెండు పశు వైద్యశాలలకు చెందిన పశు వైద్య సహాయ శాస్త్ర చికిత్సకులు డాక్టర్ హరికృష్ణ ,డాక్టర్ సుబ్బారెడ్డి ఇందులో పాల్గొనడం జరిగింది. ఈ ప్రోగ్రాం రాబోయే నాలుగు నెలల పాటు కంటిన్యూగా జరిగి ఫిబ్రవరి 28న ముగుస్తుంది. దీన్ని రేపు రాబోయే కాలంలో పశుసంవర్ధక సేవలను ఉపయోగించుకోవాలనుకున్నటువంటి రైతులు సహకరించాలని కోరారు.



# మైదుగోళం పాఠశాల అదనపు గదులకు రూ.30వేలు విరాళం

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి మండల పరిధిలోని మైదుగోళం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ.30వేలు విరాళం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులుకొరతతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక టిడిపి నాయకులు మండల కన్వీనర్ ఈ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి తాత్కాలిక గదుల నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం మండల టిడిపి కన్వీనర్ ఈ జయప్ప ద్వారా అదనపు గదులు నిర్మాణం కోసం 30 వేల రూపాయలు నగదు ఉపాధ్యాయులకు అందించారు. ప్రస్తుతం తాత్కాలిక అదనపు గదులు నిర్మిస్తామని ఇందుకు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ స్థానిక సర్పంచ్ రామచంద్ర రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ షాజు, నాయకులు మూర్తి, రామంజి, ఖలీల్, ముబారక్, ఎం ఎన్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు లేపాక్షిలో ఉచిత ఆరోగ్య శిబిరం

లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి కేంద్రంలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు లేపాక్షి మండల జనసేన నాయకుడు లోకేష్ తెలిపారు. శనివారం ఉదయం ఈ శిబిరాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని. ఏమైనా సమస్యలు ఉంటే చికిత్స కోసం ఉన్నత ఆసుపత్రులకు తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# 29న షూటింగ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా షూటింగ్ బాల్ సబ్ జూనియర్స్ ( -17 ) విభాగంలో రాష్ట్ర స్థాయి ( జిల్లా జట్టు ) ఎంపిక పోటీలను ఈ నెల 29వ తేదీ మంగళవారం బుక్కపట్నం మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి బాలురు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నారని ఉమ్మడి అనంతపురం జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ ఎం మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని పాఠశాల విద్యార్థులు వినియోగించుకోవాలని తెలియజేశారు.